



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 27 | ది. 25-4-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 27 | Date : 25-4-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


## దృఢమైన యువతే వికసిత్ భారత్‌కు బలం

### -రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** యువతే బలమైన, ప్రగతిశీల దేశ నిర్మాణానికి నిజమైన శక్తి అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం ద్వారా బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్స్‌లో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్--2026" బహుమతి పంపిణీ కార్యక్రమంకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, టీమ్ స్ఫూర్తినీ పెంపొందించడానికి, ఓర్పు , క్రమశిక్షణను అభివృద్ధి చేయడానికి కీలకమని పేర్కొన్నారు. యువతలో ఉన్న ఉత్సాహం, పట్టుదల దేశ అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ తరహా క్రీడా ఉత్సవాలు సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాలు క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో క్రీడలు కేవలం పతకాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, జాతీయ ఐక్యతకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని ప్రతి బాలబాలికకు క్రీడల్లో రాణించే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా, యుద్ధ కళలు వంటి భారతీయ సంప్రదాయాలు శరీరం,మనస్సు,ఆత్మల సమతుల్యతను పెంపొందించి శ్రేష్ఠత సాధనకు దోహదపడతాయని గవర్నర్ తెలిపారు. జాతీయ విద్యా విధానం--2020లో క్రీడలను ప్రధాన స్రవంతి విద్యలో భాగం చేయడం ద్వారా భవిష్యత్ విజేతలను తీర్చిదిద్దే దిశగా ముందడుగు పడిందన్నారు. విజేతలందరికీ అభినందనలు తెలిపిన గవర్నర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, యువ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ బలమైన, ఐక్య భారతదేశ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ డికె అరుణ మాట్లాడుతూ గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ దోహదం చేస్తుంది. క్రీడలు దేశ యువత ను మోటివేట్ చేస్తూ సరైన దిశలో నడిపిస్తాయి. పీఎం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మోదీ చొరవ తో ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో దేశం ముందంజలో నిలుస్తుంది. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో ఈ క్రీడలు ఈనెల 9 నుంచి 15 వరకు మండల స్థాయిలో, 15 నుంచి 20 వరకు అసెంబ్లీ స్థాయిలో, 21, 22 తేదీల్లో పార్లమెంటరీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ శ్రీమతి మమత, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు, అంతర్జాతీయ మహిళా క్రికెటర్లు దయానా డేవిడ్, గొంగిడి త్రిష రెడ్డి, మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెటర్ త్రిష పూజిత, ఇతర ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్--2026 బహుమతుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ కు వచ్చిన రాష్ట్ర గవర్నర్ కు ఎంపీ డి కె అరుణ,జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి జానకి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## సాగుకు భద్రత-అధిక ఆదాయం సాధించడమే లక్ష్యం

- ఏడాదంతా పొలం పచ్చగా ఉండాలి - - రైతన్నపంట పండాలి
- ఎల్‌నినో ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు - పీఎండీఎస్ అమలు
- 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగుకు యాక్షన్ ప్లాన్
- హెక్టారుకు తగ్గిన సగటు యూరియా వినియోగం
- ఈ ఏడాది 11 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు
- 250 ఎకరాల్లో కోకో సిటీ-ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- వ్యవసాయం, అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేలా... రైతులకు భద్రత, అధిక ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. డిమాండ్ ఉన్న పంటల్ని సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని... ఏది లాభదాయకమో దాని గురించి వివరించి చెప్పాలని సీఎం అన్నారు. అలాగే 365 రోజులు పంటలు పండించేలా చూడాలని, భూమిని భాగాలుగా విభజించి ఒకే రైతు వివిధ రకాల పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రైతులు ప్రకృతి సాగు కింద చేసే ఉత్పత్తులను సర్టిఫికేషన్‌తో విక్రయించేలా చర్యలు చేపట్టాలని, దీంతో ఆయా ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని అధికారులతో సీఎం చెప్పారు. రాష్ట్రంలో గతేడాది రబీలో హెక్టారుకు యూరియా వినియోగం తగ్గడం శుభపరిణామమని అన్నారు. రైతు బజార్ల నుంచి డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని, దీని కోసం ఏదైనా ఏజెన్సీ సేవలు వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా చేసేందుకు క్లస్టర్ల వారీగా అభివృద్ధి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రపంచంలోనే తొలిసారిగా కోకో పంటకు సంబంధించి 'కోకో సిటీ' ఏర్పాటు చేస్తున్నామని... కోకో సిటీ ఔత్సాహిక రైతులకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా ఉండాలని అధికారులకు సీఎం సూచించారు. 250 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేసేందుకు సరైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలని ఆదేశించారు.

**ఏపీ మష్రూమ్ మిషన్ 2026-31..** అరకు ఏజెన్సీలో కుంకుమ పువ్వు సాగును మరింత విస్తరించేలా, మంచి నాణ్యమైన దిగుబడులు వచ్చేలా అధ్యయనం జరపాలన్నారు. ఏపీ మష్రూమ్ మిషన్ 2026-2031 కింద ఏడాదికి లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. అనంతపురంలో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్న ఆపిల్, పండ్లు రుచికరంగా ఉన్నాయని, వాతావరణం కూడా అనుకూలించిందని అధికారులు చెప్పగా, మరింత విస్తీర్ణంలో సాగు జరిపేలా అక్కడ వాతావరణాన్ని అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే అవకాడో, అంజీర్, పనస, జామ, మిరియాల సాగును పెంచేలా దృష్టి పెట్టాలని నిర్దేశించారు. అంజీర్ వంటి పండ్లను డ్రైఫ్రూట్‌గా మార్చి వాటి విలువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. బీపీఎల్‌కు దిగువున ఉన్న రైతు కుటుంబాలకు అనుబంధంగా డెయిరీ, లైవ్ స్టాక్ ద్వారా అదనపు ఆదాయం పొందేలా సహకారం అందిచాల్సి ఉందని సీఎం అన్నారు. దీనికి ప్రభుత్వం నుంచి సాయం అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

**8 లక్షలు దాటిన ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు ..** రాష్ట్రమంతా క్రాప్ సర్వే చేస్తున్నామని... సాగవుతున్న పంటలు, అక్కడ జలవనరుల వివరాలు నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఫార్మర్ యాప్‌తో రాష్ట్రంలో రైతులు, భూ విస్తీర్ణం, భూసార పరీక్షలు, యూరియా-పురుగుమందులు-విత్తనాల వినియోగం వివరాలు, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు వంటి సమాచారం అంతా యాప్‌లో పొందుపరిచామని అధికారులు వివరించారు. ఆ ఏరియాలో భూగర్భ జలాలు, సమీప జలవనరుల వివరాలు ఉంటాయని, ఏ పంటలు రైతులు వేసుకుంటారనే దానిబట్టి అక్కడ వాతావరణ సమాచారం, యూరియా, విత్తనాలు అవసరాలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు ఇప్పటివరకు 8 లక్షల మంది రైతులు చేసుకున్నారని అధికారులు వివరించగా, రిజిస్ట్రేషన్‌తో పాటు దానిని ఎంతమంది రైతులు వినియోగించి లబ్ది పొందుతున్నారనేది ముఖ్యమని సీఎం అన్నారు. రైతన్నా మీకోసం ఫేజ్ 1లో 48.73 లక్షల కుటుంబాలు, ఫేజ్ 2లో 46.21 లక్షల రైతు కుటుంబాలకు పంచ సూత్రాలపై అవగాహన కల్పించామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు.

**ఏపీపై ఎల్‌నినో ఎఫెక్ట్-ముందస్తు చర్యలు..** ఈ ఏడాది నైరుతి రుతుపవనాలతో సగటు వర్షపాతం తక్కువగా, 92 శాతమే నమోదు కావొచ్చని అధికారులు అంచనాలు వివరించారు. ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలోని వర్షాధారిత ప్రాంతాలపై తీవ్రంగా పడే అవకాశం ఉందని, ముఖ్యంగా అనంతపురం, సత్యసాయి, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో వానలు తగ్గొచ్చన్నారు. ఇది పప్పుధాన్యాలు, నూనెగింజలు, నీటి ఆధారిత ఉద్యాన పంటలపై ప్రభావం చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో నివారణ చర్యల్లో భాగంగా పీఎండీఎస్ (ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్) విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వర్షాలకు ముందే విత్తనాలు వేసే పీఎండీఎస్ విధానంతో రైతులకు అధిక దిగుబడి రావడంతో పాటు ఖర్చు, ఎరువులు, నీటి వనరులు వినియోగం తగ్గుతుందన్నారు. దీంతో ఎకరాకు రూ.5,000 నుంచి రూ.7,000 వరకు రైతులు అదనపు ఆదాయం పొందుతారని చెప్పారు. ఈ ఏడాది 20 లక్షల ఎకరాల్లో దీనిని అమలు చేసేలా చూడాలని సీఎం సూచించారు. దీనిని వీబీ జీ రామ్ జీతో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలన్నారు.

**అన్ని గ్రామాల్లో ప్రకృతి సాగుకు ప్రణాళికలు..** 2025-26లో 4,116 గ్రామ పంచాయతీల్లో 17.74 లక్షల రైతులు 9.26 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు చేశారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అయితే 2026-27లో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమంత్రి భారీగా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ఏడాది మొత్తం 13,300 గ్రామ పంచాయతీలకూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని... 25 లక్షల రైతులు, 11 లక్షల హెక్టార్లలో సాగు చేసేలా చూడాలన్నారు.




## బీసీ బిడ్డ కుటుంబానికి ఆర్థికసాయం - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత


**IN THE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : AT VIJAYAWADA.**

O.S.NO.1510/2023

Between :
State Bank of India,
Retail Assets Central Processing Centre (RACPC-1)
Rep. by its Chief Manager,
Vajayawada
-----------Plaintiff

And

Kanumuri Indranadh Varma
-----------Defendant

**Address**
R/o. FFI, Kamalasai Apartments, 1st floor,
Sidhartha Street,
Nandamuri Nagar,
Andhraprabha Colony,
Ajitsingh Nagar,
Vijayawada, N.T.R. District-520015.

పై నెంబరు దావాలోని ప్రతివాదికి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు ప్రతివాది అయిన కనుమూరి ఇంద్రనాధ్ వర్మ ది.01-05-2026 వ తేదీన ఉదయం గం.10.30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యేక్షంగా గానీ లేదా వకీల్ ద్వారా గాని హాజరై అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 01-05-2026

ఇట్లు
**V.Raja Suresh**
Advocate
D.No.41-18-53,
Krishnalanka,
Vijayawada-13.
Cell : 9346221022




**అమరావతి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాలు కోల్పోయిన కడప జిల్లా తొండూరు బీసీ హాస్టల్ విద్యార్థి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బిడ్డ చనిపోతే కన్నతల్లి పడే వేదన వర్ణనాతీతమని, ఆ శోకం నుంచి కోలుకోవడం అసాధ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబానికి తాము ఉన్నామనే భరోసా కల్పించడానికే ఈ చిన్నపాటి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వేంపల్లి మండల కేంద్రానికి చెందిన గురు ప్రణీత్ కుమార్(11) తొండూరు బీసీ హాస్టల్ ఉంటూ ఆరో తరగతి చదువుతున్నాడన్నారు. వేసవి సెలవులు ఇవ్వడంతో, అదే హాస్టల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్నయ్య, తల్లితో కలిసి ఆటోలో సొంతూరు పయనమయ్యాడన్నారు. వాటర్ బాటిల్ కొని తిరిగి వస్తుండగా, టిప్పర్ లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో గురు ప్రణీత్ కుమార్ ప్రాణాలు కోల్పోవడం బాధాకర మన్నారు. పసి ప్రాయంలోనే విద్యార్థి విగతజీవిగా మారడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు.

## చంద్రగిరి పట్టణంలో 5వ బ్లూమింగ్ బర్డ్స్ అవార్డ్స్-2026

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 5వ బ్లూమింగ్ బర్డ్స్ అవార్డ్స్ ప్రదానం చేసిన ఛైర్మన్ డాక్టర్ బి. హితేంద్రనాథ్ రెడ్డి



**చంద్రగిరి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** చంద్రగిరిలోని ప్రముఖ విద్యాసంస్థ బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు 'బ్లూంఫెస్ట్-2026' తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ఛైర్మన్ డాక్టర్ బి. హితేంద్రనాథ్ రెడ్డి సారథ్యంలో ఈనెల 22న నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభతో అలరించారు. వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, శాస్త్రీయ మరియు జానపద నృత్యాలతో విద్యార్థులు మహతి ఆడిటోరియాన్ని ఉర్రూతలూగించారు.

**ఘనంగా 5వ బ్లూమింగ్ బర్డ్స్ అవార్డ్స్-2026:** వార్షికోత్సవ వేడుకల కొనసాగింపుగా, శుక్రవారం సాయంత్రం ఆహ్లాదకరమైన వాతావరణంలో చంద్రగిరి పట్టణంలో 5వ బ్లూమింగ్ బర్డ్స్ అవార్డ్స్-2026 కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది పొడవునా పాఠశాల నిర్వహించిన వివిధ పోటీలు, విద్యా మరియు క్రీడా అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఛైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఛైర్మన్ డాక్టర్ బి. హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు, మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ సుమతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది - ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్

● జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ, జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ● గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణీ





**జి.కొండూరు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది జి.కొండూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి స్థానిక ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ అన్నారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా జి.కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది.సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటా మని,73వ రాజ్యాంగ సవరణ చట్టం (1993) అమలులోకి వచ్చిన రోజు అని తెలిపారు. పల్లెలను స్వయం సమృద్ధిగా మార్చడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం దీని ముఖ్య ఉద్దేశమన్నా రు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాలను స్వచ్ఛతగా మార్చుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. **గ్రామపంచాయతీ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ :** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ నాయక్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు తో కలిసి గ్రామపంచాయతీ సిబ్బందికి ఏకరూప దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు,వెలుగు సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామ పంచాయతీరాజ్ దినోత్సవం



**విస్సన్నపేట,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డి ఎల్ డి ఓ రమణ, ప్రత్యేక అధికారి ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఈవో హరికృష్ణ కుమార్ సచివాలయ ఉద్యోగులు గ్రామ పౌరులు పాల్గొన్నారు. ప్రభుత్వంలో మూడవ అంచెగా కేంద్ర ప్రభుత్వానికి గ్రామీణ సమాజాలకు మధ్య ప్రాథమిక వారధిగా పంచాయతీలు గ్రామీణ భారతదేశంలో జవన సౌలభ్యాన్ని ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా గ్రామపంచాయతీలో స్వావలంబనను ప్రోత్సహించడంలో స్థిరమైన జవనోపాదులను సృష్టించడంలో సమ్మెత అభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్థానికరణను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వ పరంగా నడిచే డిజిటల్ కార్యక్రమాలు కీలకమైనవి అని చెప్పారు. స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా అన్ని రకాల పన్నులను జమ చేసే అవకాశం సెల్ ఫోన్ ద్వారా వచ్చిందన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని సేవలను మనమిత్ర వాట్సాప్ యాప్ ద్వారా పొందే అవకాశం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి బజార్ మూడవ వార్డుకు సంబంధించి వంద సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన బావి ఆక్రమణలు తొలగించాలని అదే సమయంలో నిరుపయోగంగా ఉన్న భావి స్థానంలో వినాయక మందిరం ఏర్పాటు చేసుకుంటామని ఆ ప్రాంత వాసులు శుక్రవారం ఉదయం జరిగిన గ్రామసభ కార్యక్రమం లో వినతి పత్రం ద్వారా ఆడటం జరిగింది. పరిసరాలను పరిశీలించి ఆక్రమాదారులను తొలగించి ప్రజా ఉపయోగంగా అందించేందుకు పై అధికారుల ఆదేశాలకు లోబడి పని చేస్తామని చెప్పారు.

## మినీ గురుకులం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

● ముఖ్య అతిథి గా పాల్గొన్న శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్





**గూడూరు, ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** స్థానిక రెండో పట్టణంలోని ఎస్టి మినీ గురుకుల పాఠశాల (బాలికలు) నందు వార్షికోత్సవ వేడుకలు మినీ గురుకులం హెడ్మాస్టర్ కె వి రజిని కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ , తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు జీవన్ థాన్ అవయవ దానం డోనార్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ హాజరై వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మరియు పోగ్రామ్ దాత డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలు ఎంతో క్రమశిక్షణతో భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఉన్నత విద్యలు అభ్యసించి బంగారు భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని మీ తల్లిదండ్రుల కల నెరవేర్చాలని తెలిపారు.అదే విదంగా రోడ్డు ప్రమాదాలు దాని నివారణకి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఆ తదుపరి ఏప్రిల్ నెలలో జన్మించిన 10 మంది విద్యార్థునులచే ప్రతి నెల క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థునలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కె వి రజిని కుమారి,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి “ఆత్మ బంధువు,” బి.సి. ల పెన్నిధి వంకేశ్వరం శ్రీనివాస్ - బి.సి.నేత పి.ఎల్.పి.యాదవ్



**మార్కాపురం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** మార్కాపురంలోని కమల హ్యాపీ హోమ్స్ నందు నూతన గృహప్రవేశం చేసినటువంటి మార్కాపురం జిల్లా బీసీ భవన్ కమిటీ కోశాధికారి యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు వంకేశ్వరం శ్రీనివాస్ ని కలిసి బీసీ భవన్ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. 2011 ఏప్రిల్ 11వ తేదీన ఏర్పడినటువంటి మార్కాపురం బీసీ భవన్ సాధన కమిటీ లో ముఖ్య బాధ్యత పోషిస్తూ మార్కాపురం డివిజన్లో ఉన్నటువంటి బీసీ సమస్యల పట్ల తన వంతు కర్తవ్యం గా పాల్గొంటూ సలహాలు సంప్రదింపులు అందిస్తున్నటువంటి వంకేశ్వరం శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ కదు అభినందనీయుడని ఈ సందర్భంగా పిఎల్ పి యాదవ్ అభిప్రాయపడ్డారు. ఎంతో మంచి మనసున్న అటువంటి శ్రీనివాస్ దంపతులు బీసీ వర్గాలకే కాక అందరితో గౌరవప్రదమైనటువంటి స్థానాన్ని పొందారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, కలవకూరి అబ్రహం, రాజ్ కుమార్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, నారాయణ గౌడ్, నాగార్జున గౌడ్, రమణ అల్లూరయ్య గౌడ్, నాగం వెంకటేష్ తదితర యాదవులు ఉన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

– చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు.



**రాజాం,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రాజాంలో 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ. యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డిఎస్పీ రాఘవులు అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం రాష్ట్రంలో పలు స్వచ్ఛంద సంస్థలు కలిసి రాష్ట్రంలో దండి మార్చ్ పేరుతో మార్చ్ 12న 100 నియోజక వర్గాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అందులో భాగంగా రాజాంలో శు క్రవారం నాడు ఏప్రిల్ 24 న ఈరోజు రాజాంలో రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మరియు జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్ నేతృత్వంలో 150 అడుగుల జాతీయ జెండాతో రాజాం రెడ్ క్రాస్, మానవతా, గాంధీ స్మారక నిధి సమన్వయ బృందం, మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు సహకారంతో రాజాంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ రాఘవులు, టౌన్ సీఐ అశోక్ కుమార్, రూరల్ సీఐ ఉపేంద్ర, కమిషనర్ ఏ రామ చంద్రరావు, ఎస్సై బాలకృష్ణ మరియు పెద్దలు ప్రభుత్వ పాఠశాలలో గాంధీజీ, స్వామి వివేకానంద విగ్రహాలకు పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత డ్రగ్స్ మత్తు పదార్దాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాజాం ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు అలాగే అంబేద్కర్ కూడలిలో మానవ హారం నిర్వహించారు. ఇందులో భాగముగా స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో జాతీయ జెండాతో డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ ప్రతినిధులు ప్రసాద్, పాత్రో, ఉమ, మానవత అధ్యక్ష కార్యదర్శులు బివి.అచ్యుత్ కుమార్, ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, బొత్స జానకి రాం, గెరజనా నీలయ్య, శిస్తు లక్ష్మునాయుడు, టిటివి రమణమూర్తి బుస్కీ మాస్టర్, మక్క అప్పలనాయుడు, ఆర్విజే.నాయుడు, రెడ్డి శ్రీను, దాసరి అమర్, దూసి రామారావు, యామన భాస్కరరావు, అడపాక దామోదర రావు, ఆర్టిహెచ్.జయదేవ్, ప్రసాద్, గర్లంకి శ్రీను గాంధీ సమన్వయ బృందం జి డి సి విద్యార్థులు, శ్రీ చైతన్య విద్యార్థులు, విజేత కోచింగ్ సెంటర్ విద్యార్థులు, గంటా కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థత గురైన కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ



**కాకినాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో అకస్మాత్తుగా అస్వస్థతకు లోనైన ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు తక్షణ చికిత్స అందించి అవసరమైన పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. కమిషనర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటే పూర్తిగా కోలుకుంటారని వైద్యులు సూచించారు.

## ధరిత్రి మాత బచావో క్యాంపెయిన్

–వ్యవసాయ శాఖ అధికారిణి రాజ్యలక్ష్మి



**విస్సన్నపేట,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ధరిత్రి మాత బచావో క్యాంపెయిన్ మండల వ్యవసాయాధికారిణి జీ.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఆహారాన్ని ఇచ్చే పుడమితల్లిని కాపాడుకోవడానికి రసాయన ఎరువుల ఉపయోగశీ తగ్గించి సేంద్రియ ఎరువులను, పశువుల ఎరువులను పచ్చిరొట్ట ఎరువును మరియు శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించాలని తద్వారా నిస్సారమైన నేల సారవంతముగా తయారు అవుతుందని ఆమె చెప్పారు. పండించే నేల ఆరోగ్యవంతంగా ఉంటే ఆ నేల నుంచి వచ్చే ఆహార పదార్థాలు తినేవారు కూడ మరింత ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. అదే రీతిలో యూరియా, డిఏపి ఎరువుల గుళికలకు బదులుగా నానో యూరియా మరియు నానో డీఏపీ ఉపయోగించాలని యూరియా మరియు డిఏపి గుళికలు కొనుగోలు ధర కంటే నానో యూరియా మరియు డిఏపి ధర తక్కువగా ఉంటుందని అంతేకాకుండా మొక్కలకు పిచికారి చేసినప్పుడు ఎక్కువ శాతం ఆకులు పీల్చుకుని వేస్ట్ అవ్వకుండా ఉంటుందన్నారు. 366 విలువ కలిగిన నానో యూరియాను కేంద్ర ప్రభుత్వశీ సబ్సిడీపై249 రూపాయలకే అందిస్తుంది అని రైతన్నల సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ఐడియా సేవా సంస్థలో వేసవి శిక్షణ శిబిరాలు



**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ది 24.04. 2026 ను ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు రాజుపేట బస్టాండ్ ఔట్ గేట్ దగ్గర గల ఐడియా సేవా సంస్థలో ఐడియాస్ ప్రాంగణంలో ఈరోజు వేసవి శిక్షణ శిబిరాలని హైదరాబాదు నుండి వచ్చిన సాఫ్ట్వేర్ నిపుణుడు అవ్వారి శాంతి చైతన్య ప్రారంభించారు. సంస్థ డైరెక్టర్ అవ్వారి శౌరి మాట్లాడుతూ, ఈ వేసవి శిబిరాలు 10 రోజులు ఉంటాయని, రోజుకు ఒక కాలనీ నుంచి 50 మంది పేద పిల్లలకి , ఆటలు, మంచి పద్ధతులు, పాటలతో పాటు, వినోదం , విజ్ఞానము మరియు బహుమతులు అందజేయడం అవుతుంది అన్నారు. ఈరోజు భగత్ సింగ్ కాలనీ నుండి మరియు వడ్డెర కాలనీ సుమారు 50 మంది పిల్లలు ఈ వేసవి శిక్షణ శిబిరమునకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బొగ్గుల కోటేశ్వర్ రెడ్డి, కేసరి రాజేశ్వరి , అవ్వారి శాంతి చైతన్య , వాలంటీర్లు రమాదేవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## తమ వైద్యంలో లోపం లేదు

–ఉపాధ్యాయుడి మృతిపై వైద్యుల వివరణ



**కాకినాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** వైద్య లోపంతో ఉపాధ్యాయుడు మరణించాడనేది నిజం కాదని ఆయనకు పూర్తి నిబంధనలతో కూడిన వైద్యాన్ని అందించామని అయినా చనిపోవడం అత్యంత బాధాకరమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) కాకినాడ జిల్లా శాఖ జిల్లా వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ మాస్టర్ మైలపల్లి శ్రీనివాస వినీల్ మృతిపై వైద్యులు కాకినాడలోని హాలులో మీడియా సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారు. శుక్రవారం ఐఎంఏ కాకినాడ అధ్యక్షుడు కాదా వెంకటరమణ, అప్నా అధ్యక్షుడు సునీల్, కార్డియాలజిస్ట్ అధ్యక్షుడు మాతా శ్రీనివాస్, అప్నా జిల్లా కార్యదర్శి చిట్ల కిరణ్, కార్డియాలజిస్ట్ కార్యదర్శి పివి నిషాంత్, ఐఎంఎ కార్యదర్శి రామకృష్ణ వివరించారు. కాకినాడ సర్పవరం జంక్షన్లో మిత్ర హార్ట్ కేర్లో ఉపాధ్యాయుడు వినీల్ 21వ తేదీ రాత్రి ఛాతీ నొప్పితో చేరారన్నారు. అన్ని పరీక్షలు నిర్వహించి రెండు స్టెంట్లను వేడి వైద్యమును ప్రారంభించామని చెప్పారు. సుమారు 45 నిమిషాల తర్వాత మరలా వైద్యం అందించామన్నారు. అయినా ఆయన మృతి చెందడం అత్యంత బాధాకరమని చెప్పారు. వైద్యంలో లోపం లేదని, అందరిని కాపాడాలనేదే మా తపన అని అన్నారు. ఈ తరహా గుండవ్యాధులు వచ్చిన వారిలో గతంలో 14 శాతం మంది చనిపోయేవారని ఇప్పుడు దానిని నాలుగు శాతంకు తగ్గించినట్లు చెప్పారు. గుండెకు స్టెంట్ వేసినా రక్తం గడ్డకట్టే విధానం ఉండడం వల్ల చనిపోతున్నట్లు పేర్కొన్నారు. స్టెంట్ వేసినా రక్తం గడ్డకట్టే చికిత్స విధానం పైన ఇంకా వైద్యులు పరిశోధన చేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యజమానులు, నర్సింగ్ హోమ్ అసోసియేషన్ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళీమాత శ్రీ వనదుర్గ ఆలయ అభివృద్ధికి కోగంటి విరాళం

● అభివృద్ధి కమిటీ సభ్యులకు రూ. 1.50 లక్షల విలువ గల చెక్కు అందజేసిన కోగంటి సత్యం



**జి.కొండూరు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో కాళీమాత శ్రీ వనదుర్గ ఆలయ అభివృద్ధికి ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ(సత్యం) రూ. 1.50లక్షలు విరాళం అందించారు.ఆలయ కమిటీకి సభ్యులకు చెక్కును అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన దేవాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కవులూరు వనదుర్గ అమ్మవారి ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందనీ ఆలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు కలగాలని ఈ విరాళం అందజేయడం సంతోషంగా ఉందని కోగంటి సత్యం వెల్లడించారు.భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు.కాళీమాత శ్రీ వనదుర్గ ఆలయ అభివృద్ధికి పెద్ద మనస్సుతో విరాళం అందజేసిన కోగంటి సత్యం కు ఆలయ కమిటీ సభ్యులు బొర్రా శ్రీనివాసరావు,బొర్రా కోటేశ్వర రావు, గరిమెళ్ళ రామారావు, పొందుగుల రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో ఆలయ పరిసరాల అభివృద్ధి,భక్తులకు సౌకర్యాల విస్తరణ వంటి పనులు చేపట్టనున్న ట్లు వారు తెలిపారు.

## విద్యార్థులకు శ్రీ వశిష్ట టాలెంట్ ఫెస్ట్ అవార్డ్స్ బహుకరణ





**నూజివీడు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని శ్రీ వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన “శ్రీ వశిష్ట టాలెంట్ ఫెస్ట్ అవార్డ్స్ 2025--2026” కార్యక్రమం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థుల ప్రతిభతో అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా డీవైఈఓ పి.ఎస్. సుధాకర్, ఎంఈఓ ఎం. ప్రసాద్, ఎంఈఓ ఎస్. జమాలియా హాజరై విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కళలు, క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.విద్యార్థులు నృత్యాలు, గాన కార్యక్రమాలు, నాటికలు తదితర సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే విద్యా, క్రీడా మరియు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ బాబు డైరెక్టర్లు మరీదు శ్రీకాంత్, శ్రీ లింగం బుజ్జి బాబు, శ్రీ షేక్ మీర్జా వల్లి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వర రావు యాదవ్ ని కలిసి అభినందనలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, రామవరప్పాడు పిఎసిఎస్ అధ్యక్షులు గోగం బాల కోటేశ్వర రావు యాదవ్,ఆగిరిపల్లి మండల యాదవ యువత అధ్యక్షుడు గోళ్ళ రాజు యాదవ్, బత్తుల కాశి విశ్వనాథ్ యాదవ్ తదితరులు

**–నూజివీడు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :**



తిరువూరు రాజుపేటలోని వేమూరి కోటయ్య ఆయిల్ బంక్ (పెట్రోల్ బంక్) ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్- ఇలకియ..

**–తిరువూరు,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :**

# పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారు

**-బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి,ఏప్రిల్ 24(వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర డివిజన్లో గల పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కట్టుబడి ఉన్నారని బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తి లోని రోడ్ నెం.01,02 లలో భూగర్భ డ్రైనేజీ పనులకు శుక్రవారం చంద్రారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఆర్.భగవంత రెడ్డి,పేర్ని ధర్మారావు,మహేష్ గౌడ్,ప్రభాకర్, ఆర్.తిరుపతిరెడ్డి,జిబి కన్నారావు, తాటికిరణ్,పి.శంకర్ రెడ్డి,వనం ఆంజనేయులు, కె.యాదగిరి,ఎం.కనక రెడ్డి,డి తిరుపతిరెడ్డి,సి.హెచ్ సత్యనారాయణ రెడ్డి,హెచ్.రాజు రెడ్డి,గోపాల్,శరత్ రెడ్డి,అరుణ , లక్ష్మి,సులోచన,పద్మ ,శోభ,జాలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు ఆర్టీసీ ఉద్యోగాలను మోసం చేశారు

**బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్**




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ):**ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో నర్సంపేటలో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానానికి నివాళులు అర్పిస్తూ మియాపూర్లో ఆర్టీసీ కార్మికులు మౌన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవికుమార్ యాదవ్ హాజరై శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ఆర్టీసీ కార్మికులను మోసం చేశాయని విమర్శించారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి గత టీఆర్ఎస్ ప్రభుత్వం హామీ తప్పిందని,అలాగే ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సరూర్నగర్ కార్మికుల సభలో ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకమైన ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దురదృష్టకరమని అన్నారు.గతంలో 55 రోజుల సమ్మె సమయంలో బీజేపీ మద్దతు తెలిపిందని,ప్రస్తుతం జరుగుతున్న సమ్మెకు కూడా పూర్తి అండగా ఉంటామని స్పష్టం చేశారు.శంకర్ గౌడ్ ఆత్మబలిదానం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ,ప్రజా పాలనలో కార్మికుల ప్రాణాలు బలి కావడం సమంజసం కాదని ప్రశ్నించారు. ఏ పరిస్థితుల్లోనూ కార్మికులు ఆత్మబలిదానాలకు పాల్పడకూడదని, సహనంతో శాంతియుతంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి,కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల లక్ష్మణ్, గణేష్ ముదిరాజ్,పట్టాభిరామ్, శివభాష,జితేందర్,శ్రీధర్ గౌడ్, రవి గౌడ్,శ్రీనివాస్ చారి,సీతారామరాజు,భరత్ కుమార్,రాము,మన్యం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### శనగ,జొన్న రైతులను ఆదుకోవాలి-ఎమ్మెల్యే పాయల్ శంకర్

**అదిలాబాద్ ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి).**మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే పాయల్ శంకర్ హైదరాబాదులో కలిసి జిల్లాలోని రైతుల సమస్యలకు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా,ప్రత్యేకించి జిల్లా రైతులు కష్టపడి పండించిన శనగలు,జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని బీజేఎల్పీ ఉపనేత, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి లేఖ రాసి విజ్ఞప్తి చేశారు

## పంచాయతీ పరిమళం!!




గ్రామమే దేశపు గుండె,
పంచాయతి దీప్తి వెలుగు
ప్రజల మాటే ధర్మం,
న్యాయం దారి చూపు వెలుగు!!
వీధి నుంచి సభకు,
స్వరమే సత్యంగా మారే వెలుగు
సహకారం చేతులు కలిపి,
అభివృద్ధి సాగించే వెలుగు!!
పల్లె పరిమళంలో పుట్టే
ప్రజాస్వామ్య పూల వెలుగు
సమస్యల్ని చర్చించి,
పరిష్కారం చూపే వెలుగు!!
పేదవాడి పలుకే పతాకం,
సమానత్వం నింపే వెలుగు
సేవలో సత్యం నిలబెట్టి,
సమాజాన్ని కాపాడే వెలుగు!!
పట్టణం దాకా చేరే మార్గం,
పంచాయతి వేసే వెలుగు
పరిశుభ్రత పరిరక్షణతో,
ఆరోగ్యాన్ని కాపాడే వెలుగు!!
పాఠశాల పునాది బలపరచి,
భవిష్యత్తు నింపే వెలుగు
నీటి చుక్కను నిలబెట్టి,
జీవనాన్ని నిలిపే వెలుగు!!
సంక్షేమం సుడిగాలి కాదు,
స్థిరంగా నడిపే వెలుగు
సంఘీభావం పెంపొందించి,
సంతోషం నింపే వెలుగు!!
గ్రామ సభ గళం వినిపించి,
హక్కులను కాపాడే వెలుగు
ప్రజల పాలన ప్రజల చేతే,
నిజం చూపే వెలుగు!!
పంచాయతి పునాది గట్టి,
దేశం ఎదిగే వెలుగు
ప్రజాస్వామ్యపు పథంలో,
భారత్ ప్రకాశించే వెలుగు!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని, 9849555485

# కొండగట్టులో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు!!

- రామగుండం ప్రజల క్షేమం కోసం మొక్కులు
- ఆంజనేయునికి గద సమర్పించిన మనాలి
- శాంతి, ఐక్యత కోసం ఆకాంక్ష



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి, ఆంజనేయునికి పంచలోహ గదను కానుకగా సమర్పించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. దేశ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, రామగుండం నియోజకవర్గంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆమె ప్రార్థించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా బలపడాలని ఆంజనేయ స్వామిని వేడుకున్నారు. ఆ స్వామి అనుగ్రహంతో సమాజంలో ఐక్యత, శాంతి, అభివృద్ధి స్థిరపడాలని ఆకాంక్షించారు. భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 420 హామీలు ఏవీ ముఖ్యమంత్రి?

- విలీనం, పీఆర్సీ హామీలు ఏమయ్యాయి?
- ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ వంచన
- శంకర్ గౌడ్ మృతికి కారణం కాంగ్రెస్సే
- మృతుడి కుటుంబానికి 50 లక్షలు, ఉద్యోగం ఇవ్వాల్సిందే
- బిజేపీ నేత కందుల సంధ్యారాణి ఫైర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని బీజేపీ నేత కందుల సంధ్యారాణి మండిపడ్డారు. గోదావరిఖని బస్ డిపో ముందు 3వ రోజు సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఆమె ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆర్టీసీ కార్మికుల కష్టాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల బాధలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఆయనను చంపింది ఈ ప్రభుత్వమేనని ఆరోపించారు. మృతుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. భేషరతుగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఒప్పుకొని వారికి న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే ఇప్పుడు మరింత దారుణమైన పరిస్థితి నెలకొందని సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సకాలంలో రాక, బకాయిలు చెల్లించక కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆమె అన్నారు. కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని, వారి హక్కుల కోసం అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. డిపో గేటు వద్ద బైఠాయించిన కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. రేవంత్ ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె విరమించేది లేదని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. కార్మికుల త్యాగాలతో నడిచే ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫైన్ కాదు.. ప్రాణం ముఖ్యం!!!

- హెల్మెట్ పెట్టుకోండి, క్షేమంగా వెళ్లండి
- నిత్యం తనిఖీలు.. సున్నితంగా సూచనలు
- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఎస్ఐ హెల్మెట్ క్యాంపెయిన్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండంలో వాహనదారుల భద్రత కోసం ఎస్ఐ హరి శేఖర్ వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్నారు. నిత్యం హెల్మెట్ తనిఖీలు చేపడుతున్న ఆయన, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు ఫైన్ వేయకుండా చక్కటి సూచనలతో తిరిగి పంపిస్తున్నారు. "హెల్మెట్ ధరిస్తేనే బైక్ డ్రైవ్ చేయాలి, ప్రాణాలు మన చేతుల్లోనే ఉన్నాయి" అంటూ ప్రతి ఒక్కరికీ సున్నితంగా వివరిస్తున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ప్రతిరోజూ ఈ తనిఖీలు నిర్వహిస్తూ ఇతర వాహనదారులకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. శిక్ష కంటే జాగ్రత్త ముఖ్యమనే ఉద్దేశంతో ఆయన చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. యువకులు సహా చాలామంది ఆయన మాటలకు ప్రభావితమై ఇప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలతో ప్రాణాలు పోతున్న నేపథ్యంలో ఈ అవగాహన చాలా అవసరమని ఎస్ఐ చెబుతున్నారు. ఫైన్ భయంతో కాకుండా బాధ్యతతో హెల్మెట్ పెట్టుకునే సంస్కృతి రావాలన్నదే తన లక్ష్యమని ఆయన తెలిపారు. పోలీసులు కఠినంగా కాకుండా స్నేహపూర్వకంగా వ్యవహరిస్తే మార్పు సాధ్యమని ఈ ఘటన నిరూపిస్తోంది. ఎస్ఐ హరి శేఖర్ చేస్తున్న ఈ మంచి పనిని స్థానికులు, వాహనదారులు అభినందిస్తున్నారు. ఆయన చొరవతో రామగుండంలో హెల్మెట్ వినియోగం పెరిగింది. నిబంధనలు పాటించడం మన క్షేమం కోసమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలని పోలీసులు కోరుతున్నారు. ఇలాంటి సానుకూల దృక్పథం ఉన్న అధికారులు ఉంటే సమాజంలో ఖచ్చితంగా మార్పు వస్తుంది.

# ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ!!

- కేటగిరీల వారీగా బీమా ప్రయోజనాలు
- ప్రమాద బీమా కోటి వరకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక రక్షణ
- అత్యాధునిక సేవలను వినియోగించుకోవాలని సూచించిన చీఫ్ మేనేజర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం ఏరియా-1 జియం లలిత్ కుమార్ ను ఎస్.బీ.ఐ ఉన్నతాధికారులు శుక్రవారం కలిసి, సింగరేణి ఉద్యోగుల సంక్షేమ నిమిత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న 'సాలరీ ప్యాకేజీ బీమా' పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జీతం ఆధారంగా సిల్వర్ నుండి రేడియం వరకు వివిధ కేటగిరీలుగా విభజించబడిన ఖాతాదారులకు బ్యాంక్ కల్పిస్తున్న అద్భుతమైన బీమా సౌకర్యాలను వివరించారు. ముఖ్యంగా, ప్రమాదవశాత్తు జరిగే మరణం లేదా వైకల్యానికి కోటి రూపాయల వరకు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, ఎటువంటి అదనపు ప్రీమియం లేకుండా 10 లక్షల రూపాయల సాధారణ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. అలాగే, ఎస్‌బీఐ ఏటీఎం కార్డు వాడే వారికి కేటగిరీని బట్టి అదనపు బీమాతో పాటు, ఉద్యోగి కుటుంబంలోని నలుగురు సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున మొత్తం 20 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయోజనాలను పొందేందుకు ఉద్యోగులందరూ తమ జీతాల ఖాతాలను ఎస్‌బీఐ ప్యాకేజీకి అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, సింగరేణి బ్రాంచ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 (బూర్గంపహాడ్) (వార్తాప్రభ ప్రతినిధి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్..అన్నదాత నిలువుదోపిడీ! - కొనుగోలు కేంద్రాలు 'ఉత్తుత్తి' ముచ్చటేనా? - ముందు తెరిచారు.. వెనక్కి మళ్లారు! - బస్తాకు రూ. 600 కోత.. దళారుల రాజ్యమేలుతున్న బూర్గంపహాడ్ 'ప్రతి గింజనూ కొంటాం.. రైతును రాజును చేస్తాం' - ఇవి ప్రభుత్వ పెద్దలు వేదికలెక్కి వినిపించే ఆర్భాటపు ప్రకటనలు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే 'చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి మోసపూరిత పనులు' అన్నట్లుగా ఉంది. దళారీ వ్యవస్థను తుదముట్టిస్తామని గొప్పలు చెప్పుకుంటూ ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. తెరిచిన రెండు రోజులకే బోర్డులు తిప్పేయడం గమనార్హం. అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం బూర్గంపహాడ్ అన్నదాతల పాలిట శాపంగా మారింది.

**- దళారీ 'బకాసుర' హస్తం:**బూర్గంపహాడ్ పీఏసీఎస్ యార్డులో కొనుగోలు ప్రక్రియ అటకెక్కడంతో, ధాన్యం రాశుల వద్ద రైతులు కంటతడి పెడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం 75 కిలోల బస్తాకు రూ. 2,000 లభించాల్సి ఉండగా, కేంద్రాలు మూతపడటాన్ని ఆసరాగా చేసుకున్న దళారులు అమాంతం రూ. 1,400 కే తెగనమ్మాలని రైతులను పీల్చి పిప్పి చేస్తున్నారు. అంటే ఒక్కో బస్తాపై రైతు ఏకంగా రూ. 600 నష్టపోవాల్సి వస్తోంది.

# హైదరాబాద్

## 36 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు!!

**హోంగార్డ్ షరీఫుద్దీన్‌కు పోలీస్ శాఖ సత్కారం**

**తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన హోంగార్డ్‌కు ప్రశంసలు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 36 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న హోంగార్డ్ ఎం.డి. షరీఫుద్దీన్‌కు శుక్రవారం అదనపు డీసీపీ (అడ్మిన్) కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని సబ్ యూనిట్‌లో హోంగార్డ్ గా విధులు నిర్వహించిన షరీఫుద్దీన్ సేవలను కొనియాడుతూ అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖకు ఆయన అందించిన నిబద్ధతతో కూడిన సేవలను ఈ సందర్భంగా అధికారులు ప్రశంసించారు. 36 ఏళ్ల పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు తోటి సిబ్బందికి ఆదర్శమని అధికారులు కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన కుటుంబంతో సంతోషంగా గడపాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, హోంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, ఆర్ఐ (అడ్మిన్) శేఖర్, ఆర్ఐ (ఎంటీఓ) మల్లేశం తదితరులు పాల్గొని షరీఫుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి




**కూకట్ పల్లి,ఏప్రిల్24(వార్తాప్రభ):**అల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వరా నగర్ డివిజన్ ప్రగతి నగర్ కాలనీ లో ఎంటమాలజీ టీం దోమల నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. శుక్రవారం ప్రగతి నగర్ అధ్యక్షులు తిరుపతి రావు కలిసి డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి,ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే అనగా ప్రతి శుక్రవారం మన ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తొలగించుకోవాలి మరియు టెర్రస్ పైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉండేలాగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,అనంతరం వార్డ్ ఎంటమాలజీ సూపర్వైజర్ నరేష్ మాట్లాడుతూ వారానికి ఒకసారి నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమలను లార్వా దశలోనే నివారించి దోమల ద్వారా వచ్చే డెంగ్యూ మరియు మలేరియా వంటి వ్యాధులను అరికట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తిరుపతిరావు, ఉపాధ్యక్షులు,బాబురావు,కాలనీ కోశాధికారి,శివాల రాము, సెక్రటరీ విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ,ప్రేమ రాజ్, కనకా రెడ్డి,ముత్తయ్య,సత్తయ్య, అమరేందర్ రెడ్డి,నరసింహులు, లీలా బాయ్,రవి,మల్లేష్,కమల్ హాసన్,సంతోష్ నాయుడు, మరియు కాలనీవాసులు ఏంటోమలజీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పార్క్ గోడ కూల్చివేత

**కఠిన చర్యలకు జోనల్ కమిషనర్ ఆదేశం**



**జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 24, (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినా, పార్క్ స్థలాలను ఆక్రమించినా సహించేది లేదని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ హెచ్చరించారు. జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మనగర్ బి-బ్లాక్‌లోని బుద్ధ విహార్ పార్క్ ప్రహరీ గోడను కూల్చివేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అకారణంగా గోడ కూల్చివేత** శుక్రవారం మైసమ్మనగర్ బి-బ్లాక్ కమిటీ సభ్యులు జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బస్తీలోని బుద్ధ విహార్ పార్క్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతుండగా, పక్కనే ఉన్న షిర్డీ హిల్స్ బస్తీకి చెందిన ఒక వ్యక్తి అకారణంగా ప్రభుత్వ ప్రహరీ గోడను కూల్చివేశారని వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడమే కాకుండా, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

**అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి** దీనిపై తక్షణమే స్పందించిన జోనల్ కమిషనర్.. గోడ కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ లావణ్య ను ఆదేశించారు. అదేవిధంగా పార్క్‌ను త్వరగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జోనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో మైసమ్మనగర్ బి-బ్లాక్ అధ్యక్షుడు బసవప్ప, జనరల్ సెక్రటరీ బండారి రవీందర్ రెడ్డి, బస్తీ పెద్దలు ఎల్.ఎ.సి. వెంకటేష్, హనుమంతు, పాపిరెడ్డి, జమేదార్ సంతోష్, శ్రీశైలంచారి, రమేష్ చారి, కుర్మారెడ్డి, రాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ ని కాచుకోలేకపోతున్నారా ?

వైసీపీ ఒక రాజకీయ పార్టీగా పదిహేనేళ్ళ వయసు కలిగినది. మూడు సార్వత్రిక ఎన్నికలను చూసింది. అందులో రెండు ఓడితే ఒకటి బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచి అధికారం దక్కింది. ఒక 2014లో ఓడినా విజయానికి దరిదాపులకు వచ్చింది. 2024లో అయితే భారీ ఓటమితో చతికిలపడింది. ఇక వైసీపీ ఒక రాజకీయ పార్టీగా సంస్థాగతంగా నిర్మాణం అయితే మిగిలిన పార్టీలకు భిన్నం. జగన్ అభిమాన గణమే వైసీపీకి అండ దండగా ఉంటారు. అదే సమయంలో వైసీపీకి గ్రౌండ్ లెవెల్ దాకా అభిమానులు కార్యకర్తలు ఉన్నారు అలాగే సీనియర్ నేతలకు కొదవ లేదు. ఇంత మంది బలం బలగం ఉన్నా వైసీపీకి లేనిది సరైన సమయానికి అవసరమైన వ్యూహాలు అని అంటున్నారు.అవతల వైపు చూస్తే తెలుగుదేశం పార్టీ వ్యూహాల పుట్ట. ఆ పార్టీ నాలుగు వైపుల నుంచి బాణాలు వేస్తుంది. వాటిని తట్టుకోవడంతోనే వైసీపీకి పుణ్య కాలం సరిపోతోంది. అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా వైసీపీకి ఇదే ఇబ్బంది. నిజానికి విపక్షంలో ఉన్న పార్టీకి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. పారా హుషార్ అంటూ జెండా ఎగరేయాల్సిన పరిస్థితి. వైసీపీ మాత్రం అందుకు భిన్నం. అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా రాళ్ళ దెబ్బలు తింటూ ఉంటుంది. ప్రత్యర్థులు చేసే రాజకీయ విమర్శలకు జవాబు చెప్పుకోవడానికి నానా తంటాలు పడుతూ ఉంటుంది.ఇక వైసీపీ ఆవిర్భవించిన నాటి నుంచే డిఫెన్సివ్ మోడ్ లోనే సాగుతోంది. ఇతర పార్టీలు చేసే ఆరోపణలు విమర్శలకు ఆన్సర్ చేయడమే వైసీపీ పనిగా ఉంటుంది. పోనీ అక్కడైనా సరిగ్గా వ్యవహరిస్తోందా అంటే అదీ లేదు, తడబాట్లు పొరపాట్లు చేస్తూ పోతోంది. టీడీపీ పది గొంతులకతో పది రకాలుగా ప్రతీ రోజూ చేసే విమర్శలకు వైసీపీ నుంచి కౌంటర్లు అయితే పేలవంగా వస్తాయని అంటున్నారు. పైగా లేట్ గా రియాక్ట్ కావడం ఆ పార్టీకి మరో ఇబ్బంది కరమైన అంశంగా ఉంది.తెలుగుదేశం పార్టీకి అపర చాణక్యుడు లాంటి చంద్రబాబు నాయకుడు. ఆయన తనదైన వ్యూహాలతో వైసీపీని చక్రబంధం చేస్తున్నారు. దాంతో వైసీపీ ఆ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడుతోంది. తాజాగా కడప జిల్లాలో వైసీపీ కార్యకర్త దస్తగిరి హత్య మీద టీడీపీ టోటల్ గా వైసీపీని దోషిగా చేసి జనం ముందు పెట్టింది. సొంత పార్టీ వారినే చంపుకుంటున్నారు అని కూడా భారీ ఎత్తున విమర్శలు చేసింది. అయితే దీనికి కౌంటర్ చేయడంలో వైసీపీ వెరీ వీక్ అని తేలిపోతోంది. అనకాపల్లి సభలో కూడా చంద్రబాబు ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ వైసీపీని ఏకంగా కిల్లర్ పార్టీగా అభివర్ణించారు. దాంతో కౌంటర్ చేయడానికి వచ్చిన వైసీపీ నేత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ టీడీపీ మీద విమర్శలు చేశారు కానీ అవి పెద్దగా పదునుగా లేవని అంటున్నారు. దేశంలో ఎక్కడ ఏమి జరిగినా జగనే బాధ్యుడిని చేస్తారా అంటూ గుడివాడ ప్రశ్నించడం డిఫెన్స్ మోడ్ లోనే ఉందని అంటున్నారు.జగన్ ని ఒక పద్ధతి ప్రకారం టీడీపీ జనంలో పెట్టి నెగిటివ్ ఇమేజ్ ని బిల్డప్ చేస్తోంది అని వైసీపీ నేతలు బాధపడుతున్నారు జగన్ వ్యక్తిత్వం హననం చేస్తున్నారు అని కూడా అంటున్నారు. పార్టీ నేతల నుంచి ఎమ్మెల్యేలు మంత్రులు సీఎం దాకా ప్రతీ రోజూ జగన్ ని టార్గెట్ చేస్తున్నారు అని బాధ పడుతున్నారు. అయితే రాజకీయాల్లో ఆవేదనలకు నో చాన్స్. డిఫెన్స్ మోడ్ కాదు అఫెన్సివ్ గా ఉంటేనే ఎవరైనా నిలిచేది గెలిచేది. కానీ అదే వైసీపీకి వంటబట్టడం లేదని అంటున్నారు.

## మొబైల్ కోర్ట్ లో జరిమానా విధింపు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారిని కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం అధికారులు గుర్తించి మొబైల్ కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి జి. లెనిన్ బాబు విచారించి సమస్యలకు కారణ మైన వారికి జరిమానా విధించారు. సర్కిల్– 1 కార్యాలయంలో శుక్రవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సంచార న్యాయస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులపై చెత్త, చెదారం వేసిన వారితో పాటు, రహదారుల పై జంతువులు, పెంపుడు కుక్కలను వదలారు, కాలువల్లో వ్యర్ధాలు వేసి మురుగుపారుదలకు ఆటంకం కలిగించివారు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిని గుర్తించి 14 కేసులు నమోదు చేసి వారిని జడ్జ్ ముందు హాజరుపరిచారు. విచారించిన జడ్జి వారికి జరిమాన విధించగా అధికారులు రూ. 2,940/-వసూలు చేశారు. అధికారులు ఏఎంహెచ్1 అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్లు డి సోమరాజు, ఎస్ వి ఎస్ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.


## మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిన సిఐ సుబ్రహ్మణ్యం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):** విపరీతంగా పెరిగిపోతున్న ఎండల నేపథ్యంలో వాహనదారుల దాహాన్ని తీర్చేందుకు మధ్యక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సీనియర్ జర్నలిస్ట్ అజయ్.కోలా అన్నారు. గత ఆరు రోజులుగా అజయ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆరవ రోజు ఇబ్రహీంపట్నం సిఐ సుబ్రహ్మణ్యం మజ్జిగను వాహనదారులకు అందించారు. రోజురోజుకు పెరిగిపోతున్న ఎండల నేపథ్యంలో ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందినీయమని కొనియాడారు. గత ఆరు రోజులుగా మచ్చిక పంపిణీ నిర్వహించటం వాహదారులు మరియు పాదచారుల దాహం తీర్చటం గొప్ప కార్యక్రమమని, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం వచ్చేనెల 30వ తేదీ వరకు ప్రతిరోజు మజ్జిగను అందించడం జరుగుతుందని అజయ్ తెలిపారు.

# డ్రైనేజీ నీటి కంపునుండి కాపాడండి మహా ప్రభో

### విద్యాధరపురం రాచకొండ వారి వీధి నివాసితుల విజ్ఞప్తి





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అపార్ట్మెంట్ లో నుండి డ్రైనేజీ వాటర్ రోడ్డు పై తిష్ట వేస్తోంది మురుగు కంపు తో ముక్కుపుటలు అదురుతున్నాయి ఈ బాధలు నుండి కాపాడండి మహా ప్రభో అంటూ స్థానికులు మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు మొర పెట్టుకొన్నా పట్టించుకోవడంలేదని రాచకొండ వారి వీధిలో నివసించే ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. రాచకొండ వారి వీధి కామకోటి నగర్,విద్యాధరపురం నందు... యు జి డి పైపులైను కొత్తగా వేయవలసి ఉన్నది (పెద్దది) ......రాచకొండ వారి వీధి సందు చివర నందు కౌస్తుభఅపార్ట్మెంట్ (100 ఫ్లాట్లుచేసి) ఉన్నారు. సదరు అపార్ట్మెంట్ యూజీడి సంబంధించినకలెక్షన్ మొత్తం డ్రైనేజీ వాటర్ రాచకొండ వారి వీధి యూజీబీ కలెక్షన్ లో కలిపిఉన్నారు .దీనివలన రాచకొండ వారి వీధి నందు యూజీడి కలెక్షన్ డ్రైనేజీ నిరంతరముపొంగి పొర్లుతున్నది...... దీని వలన ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు చాలాఇబ్బందులు పడుతున్నారు. సెప్టిక్ వ్యర్థములు మురుగు నీరు రోడ్ల పైన పొంగిపొర్లుచున్నదికావున మా . తమరు మన్నించి సదరు కౌస్తుభ అపార్ట్మెంట్ యొక్క యూజీడికలెక్షన్ వేరేవైపు మార్చవలసినదిగా లేకపోతే మా రాచకొండ వారి వీధి యందు యూజీడి కలెక్షన్పైపులైను పెద్దది ఏర్పాటు చేయవలసినదిగా ప్రార్థించుచున్నామని ఈవిషయమై చాలాసార్లు తాము వాట్సాప్ ద్వారా కార్పొరేషన్ వారికి తెలియజేసినా ఎవ్వరూ స్పందించలేదని స్థానికులు ఆరోపించారు. కౌస్తుభఅపార్ట్మెంట్ వారి యొక్క వ్యర్థములనురాచకొండ వారి వీధి యందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లోనికి పెద్దపెద్ద మోటార్ల ద్వారా24/7 పంపించేస్తున్నారు. దీనివలన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగి పొల్లుచున్నది.ఆ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యందు చిన్న పిల్లలు వాడేటువంటి డైపర్లు ఇతర గుడ్డముక్కలు వచ్చుచున్నవి మరియు సెప్టిక్ ట్యాంక్ వ్యర్థములు పేరుకుపోతున్నాయి.దీనివలన ఆ ఏరియా నందు మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరములు కావున అధికారులు మా యందు దయవుంచి సదరు కౌస్తుభ అపార్ట్మెంట్ వారి పైన చర్యలుతీసుకోవలసినదిగా రాచకొండ వారి వీధి యందుఉన్నటువంటి నివాసములు వారికి తగున్యాయం చేయవలసినదిగా తమరికి విన్నవించుచున్నామని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు అధికారులు బుట్టదాఖల చేశారు. ఇప్పటికైనా ఆ సమస్యని పరిష్కరించాలనిరాచకొండ వారి వీది వాస్తవ్యులు కోరుతున్నారు.

# నగరంలో డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో చేయండి

### విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో డీసెల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సివిఆర్ ఫ్లైఓవర్, మిల్క్ ప్రాజెక్ట్, హెచ్ బి కాలనీ, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, పున్నమిఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా సివిఆర్ ఫ్లైఓవర్ వద్దున్న మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ ఎక్సలేటర్ ద్వారా డీసిల్టింగ్ పనులను శరవేగంగా చేయాలని అన్నారు. నగరంలో కూడా వాహనాల సంఖ్యను పెంచి, డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. తదుపరి హెచ్ బి కాలనీలో ఉన్న వీఎంసి స్కేటింగ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. స్కేటింగ్ కోసం వచ్చే చిన్నారులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని, మెరుగైన సౌకర్యాలు వారికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. తదుపరి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లో ఉన్న అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు త్రాగునీటి సరఫరా ఆహారంలో నాణ్యత పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు వారి అభిప్రాయంలో అన్ని బాగున్నాయని తెలిసాక సంతృప్తి చెందారు. నోడల్ ఆఫీసర్లు ప్రతిరోజు అన్న క్యాంటీన్ పరిశీలించి అక్కడ ఎటువంటి సమస్య తలెత్తనివ్వకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి పున్నమి ఘాట్, భవానిపురం లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల్లో పాల్గొన్నారు. మొక్కలను నాటి, ప్లాస్టిక్ నివారణకు ఏర్పాటుచేసిన డస్ట్ బిన్ లను ప్రారంభించారు. పర్యావరణ హితం కోసం లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు అభినందించారు.ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు లైన్స్ గవర్నర్ల లయన్ వి వి పి ఎస్ ఆంజనేయులు, ఫస్ట్ గవర్నర్ ఎలెక్ట్ లయన్ శ్రీనివాసరెడ్డి, సెకండ్ గవర్నర్ ఎలెక్ట లయన్ వై గాంధీ, ఫాస్ట్ గవర్నర్స్ లయన్ ఒక్కళ్లగడ్డ భాస్కర్ రావు, లయన్ దేవినేని జోసీ కుమారి, సభ్యులు పాల్గొన్నారు.

### విజయవాడ నగరపాలక సంస్థ బౌండరీల పెంపు పై

# రాజకీయ పార్టీలతో సమావేశం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలో మీటింగ్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నగరపాలక సంస్థ డివిజన్లో పెంపు నేపథ్యంలో బౌండరీపై అభిప్రాయాలను తెలుసుకునేందుకు చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విజయవాడ నగర పరిధిలో ప్రస్తుతం ఉన్న 64 డివిజన్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు 86 డివిజన్లకు పెంచుతున్నందుకుగాను, కొత్తగా ఏర్పాటు చేసిన డివిజన్ల బౌండరీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇచ్చి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డివిజన్ల బౌండరీల మార్పులో వారికి ఏమన్నా అభ్యంతరాలు ఉన్నచో తెలుపవచ్చని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్నాక మరల మార్పులు చేర్పులతో డ్రాఫ్ట్ డివిజన్లో మ్యాప్ ను ప్రజల ముందుకు ఏప్రిల్ 27, 2026న వివిధ పత్రికల ద్వారా ప్రచురించి ప్రజల నుండి అభ్యంతరలు ఏమన్నా ఉన్నచో సేకరిస్తామని తెలిపారు. ప్రచురించిన 15 రోజుల గడువులో ప్రజలు వారి అభిప్రాయాలను తెలిపిన తర్వాత, ఆ అభిప్రాయాలను పరిగణంలో ఉంచుకొని తుది డివిజన్ల మ్యాప్ ను ఖరారు చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డెప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు పి.మోహన్ బాబు, రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏకలవ్య నగర్. ఇళ్లకు రిజిస్ట్రేషన్ల కల్పించాలని ఎమ్మెల్యే సుజనాకి వివరిస్తున్న.టిడిపి మహిళా నేత పువ్వుల సలోమి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ.పశ్చిమ నియోజకవర్గం.భవానిపురం ఊర్మిళ నగర్ లో ఏకలవ్య నగర్ నందు గత 30 సంవత్సరాల నుండి నివాసము ఉంటున్నాము. మేము ప్రభుత్వ రూల్స్ ప్రకారం. నగర పాలక సంస్థ ఇంటి పన్నులుమరియు ఇతర పన్నులను కట్టుకొనుచున్నాము. విద్యుత్ శాఖ వారు కరెంటు కూడా ఇచ్చి యున్నారు. కానీ మా ఇండ్లకు రిజిస్ట్రేషన్ జరుగలేదు. మా ఏకలవ్య నగర్ నందు సుమారు 380 కుటుంబాలు ఇండ్లు ఉన్నవి..జనాభా సుమారు రెండు వేల మందికి పైగా నివసిస్తున్నాము..మేము ఉంటున్న నివాసములు 22ఎ పరిధిలో ఉన్నవి అని తెలియజేసినారు..మాలాంటి మధ్యతరగతి కుటుంబాలు న్యాయం చేసేందుకు మన కూటమి ప్రభుత్వం 22ఎ పరిధిని తొలగించినది.. కాబట్టి స్థానిక విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి గార్లను.. టిడిపి నేతలు. పువ్వుల సలోమి..పువ్వుల కాంతారావు స్థానికులతో కలిసి ఎమ్మెల్యే. సుజనా చౌదరికి ఆ ప్రాంతం ఒక్క విషయాలు ఆ ప్రాంతంలో పేద మధ్యతరగతి కుటుంబాల యొక్క పరిస్థితులను వివరించారు. మీలాంటి కేంద్ర స్థాయి అనుభవం ఉన్న వ్యక్తి. ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా గెలవడం మా అదృష్టంగా భావిస్తూ..మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మన నియోజకవర్గంలో మా ఊర్మిళ నగర్ లో ఏకలవ్య నగర్ ఉన్నటువంటి పేద మధ్యతరగతికుటుంబాలకు వాళ్ళ నివసిస్తున్న ఇల్లులకు రిజిస్ట్రేషన్లు కల్పించాలని..ఈ రిజిస్ట్రేషన్ విషయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో.. ఈ కూటమి ప్రభుత్వ సారధ్యంలో ఈ ప్రాంత ప్రజలకు ఇల్లులు రిజిస్ట్రేషన్ కల్పించి పేద మధ్యతరగతి తంబాలను ఆదుకునేందుకు తమరు కృషి చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి గార్లకు ఈప్రాంతంఒక్కవిషయాలను.. తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పువ్వుల సలోమి టిడిపి పార్టీ సిటీ మహిళా వైస్ ప్రెసిడెంట్.. టిడిపి నేత. పువ్వుల వెంకట కాంతారావు... అబ్రహం. సతీష్ రాఘవయ్య.. స్థానికులు ఎమ్మెల్యేని కలిశారు.

# కాలువల వద్ద అప్రమత్తం... ఎస్సై రాజేష్ హెచ్చరిక



**సంగం ఏప్రిల్ 24(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలంలో వేసవి కాలం దృష్ట్యా కాలువల వద్ద ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో ఎస్సై రాజేష్ కావలి కాలువ కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులకు వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో వారు కాలువల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. కాలువలు చెరువులు నదుల వద్ద ఈతకు వెళ్లడం ప్రమాదకరమని ఆయన సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా కాలువల వైపు వెళ్లకుండా కట్టడి చేయాలని కోరారు. ఈత సరదాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎటువంటి అనుకోని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. పోలీసులు ప్రజల భద్రత కోసం ఇలాంటి చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

# అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిన్నపాటి జాగ్రత్తలు, అవగాహనతో అగ్ని ప్రమాదాలను దాదాపుగా నివారించవచ్చని ఎన్టీ ఆర్ జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎ.వి. శంకర రావు అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్; ఎన్.సి.సి విభాగాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించి ప్రదర్శనా పూర్వక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ చాలా వరకు అగ్ని ప్రమాదాలు నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్ల జరుగుతున్నాయన్నారు. ప్రమాదం సంభవించినప్పుడు భయాందోళనలకు గురికాకుండా, తక్షణం స్పందించి, మంటలను అదుపులోకి తెచ్చుకునేందుకు ప్రయత్నించాలన్నారు. అనంతరం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి అగ్ని ప్రమాదాల నివారణ ఎలా చేయాలో ప్రయోగపూర్వకంగా వివరించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రమాదం జరిగినప్పుడు వృద్ధులు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, కెప్టెన్ విజయభాస్కర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.పవన్, జి.గౌతమీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బుద్దా వెంకన్న ఆర్థిక చేయూత



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల మరణించిన 51 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాయన కనకారావు కుటుంబానికి జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బుద్ధా వెంకన్న పెద్ద కర్మ నిమిత్తం 20,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, (చంటి) నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు సుఖాసి సరిత, బంక నాగమణి, 52వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబ, 51 వ డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు, వడ్డీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం దృశ్య త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక చర్యలు తీసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవికాలం దృశ్య త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా జక్కంపూడి కాలనీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ, భూగర్భ డ్రైనేజ్ మరియు త్రాగునీటి సరఫరా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి జక్కంపూడిలో ఎటువంటి భూగర్భ డ్రైనేజ్, త్రాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణలో సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. డ్రోన్లతో పర్యవేక్షిస్తూ జె ఎన్ ఎన్ యు ఆర్ యం అపార్ట్మెంట్లు పైనున్న ట్యాంకుల మూతలు ఉన్నాయా లేవా అని ఎప్పటికప్పుడు చూసుకుంటూ లేనిచో వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం ఉండరాదని ముఖ్యంగా వేసవికాలంలో జక్కంపూడి ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ స్థలాల అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు: ఎంపీడీవో

**ఉరవకొండ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉరవకొండ పంచాయతీ పరిధిలో పంచాయతీ స్థలాల అక్రమ విక్రయాలపై ఎంపీడీవో రవి ప్రసాద్ కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సొసైటీలు, కళ్యాణ మండపాలు, దేవాలయాలు, ట్రస్టులకు కేటాయించిన భూములను వ్యక్తిగతంగా వినియోగించరాదని, ఇప్పటికే కొందరు ఈ స్థలాలను విక్రయించినట్లు గుర్తించామని, ఇది చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. పంచాయతీ స్థలాలను అమ్మినా, కొనుగోలు చేసినా ఇద్దరిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

# "శరీరంలో ఆమ్ల-క్షార అసమతుల్యతను వైద్యులు గుర్తించాలి"

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మన శరీరంలో ఆమ్ల-క్షార సమతుల్యత లో అనేక వ్యాధులలో అసమతుల్యత వస్తుందని, దీనిని తొలి దశలోనే గుర్తించి సత్వర చికిత్స చేయడం ద్వారా ప్రాణాపాయం నుండి రోగిని కాపాడవచ్చునని కాటూరి మెడికల్ కాలేజీ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కె. ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం రాత్రి ఐఎంఏ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ సంస్థ సహకారంతో వైద్యులకు నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కుమార్ ప్రధాన వాస్తుగా పాల్గొని ప్రసంగించారు. సభకు ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ ఉదయ్ కుమార్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ శరీరంలో ఆమ్ల-క్షార సమతుల్యతలో అసాధారణతులను గుర్తించేందుకు ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ అనాలసిస్( ఏ బి జి విశ్లేషణ)పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు .ఈ పరీక్షలో రక్తం లోని పీహెచ్ ను ,ఆక్సిజన్, కార్బన్డయాక్సైడ్ ,బై కార్బోనేట్ పరిమాణాలను గుర్తించడం జరుగుతుందన్నారు. ఇవి యాసిడ్ బేస్ బ్యాలెన్స్ లో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. శ్వాస సంబంధ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, సెప్సిస్, డయాబెటిక్ కీటో ఎసిడోసిస్ ,జీర్ణాశయ వ్యాధులు, ఆస్తమా, పాయిజనింగ్ తదితర వ్యాధులలో ఆమ్ల-క్షార




సమతుల్యతలో అసాధారణ మార్పులు వస్తాయన్నారు. రక్తపరీక్షల ద్వారా ఈ అసాధారణ మార్పులను గుర్తించి, చికిత్స చేయడం ద్వారా బాధితులను త్వరగా కోలుకునేలా చేయవచ్చునన్నారు .సభలో పాల్గొన్న ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ చైర్మన్ డాక్టర్ వై .విశ్వ జ్యోతి మాట్లాడుతూ నేడు చాలా సులభంగా ఆమ్ల-క్షార అసమానతలను గుర్తించే పరీక్షలు అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు .ఆమ్ల-క్షార అసమతుల్యత తో వచ్చిన అనేకమంది బాధితులలో కారణాలను ,నిర్ధారణ పరీక్షలు ,చికిత్స విధానాలపై వైద్యులతో చర్చించారు. ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ మాట్లాడుతూ నేటి ఆధునిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స విధానాలను వైద్యులందరూ ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఐఎంఏ ఈ నిరంతర వైద్య విద్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు . కార్యదర్శిడాక్టర్ బి. సాయికృష్ణ మాట్లాడుతూ వైద్యులు ఆమ్ల-క్షార అసమానతల విషయంలో సంపూర్ణ అవగాహనతో ఉండాలి అన్నారు .అప్పుడే రోగికి సమర్ధవంతమైన చికిత్స అందించగలుగుతారన్నారు. నూతనంగా వైద్య వృత్తిలోకి ప్రవేశించే వైద్యులందరూ ఐఎంఏ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. జాతీయ ఐఎంఏ ఈ నెలాఖరి వరకు సభ్యత్వ రుసుంలో భారీగా రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. అలానే మన రాష్ట్రంలో ఐఎంఏ వైద్యులకు అనేక సంక్షేమ పథకాలు ఉన్నాయని, వాటిని కూడా వైద్యులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ నాగేళ్ల కిషోర్, డాక్టర్ బి. బి .అప్పారావు , డాక్టర్ ఆదం ఖాన్, అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు .

## మట్టగుంటలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం.



**కలిదిండి ఏప్రిల్ 24 (వార్త ప్రభ)** పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదాను కల్పించి గ్రామీణ స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడమే పంచాయతీరాజ్ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు.మండలంలోని మట్టగుంట గ్రామ సచివాలయం వద్ద పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమల్లోకి వచ్చిందని, దీనితో అట్టడుగు స్థాయి పరిపాలనా అధికారాలు గ్రామ స్థాయికి బదిలీ అయిన రోజుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రజాస్వామ్యానికి పునాదులైన పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అందరూ కలసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి ఈశ్వర పరుశురాముడు, దున్నా సత్యనారాయణ, కోపనాతి శంకర్, కోపనాతి బంగార్రాజు, కోపనాతి రాము, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి గంగా శంకర్, వీఆర్వో డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెరమణ గ్రామంలో మెగా వైద్య శిబిరం

**నీటి నమూనాలను పరిశీలిస్తున్న అధికారులు**



**సంగం ఏప్రిల్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం పరిది ,లోని పెరమణ గ్రామంలో మెగా వైద్య శిబిరం ఇంటింటి ఆరోగ్య సర్వే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సుజాత ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.గ్రామ నాయకుడు పిట్టి పట్టాభి రామిరెడ్డి సహకారంతో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్ నేతృత్వంలో శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను తెలియజేసి తగిన వైద్య సేవలు పొందారు.త్రాగునీటి వనరులను పరిశీలించి నీటి నమూనాలను సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు.జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారు.వేసవి నేపథ్యంలో వడదెబ్బ ప్రమాదాన్ని నివారించేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు.ఉదయం 10 గంటల లోపల సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే పనులు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని 104 సర్వీసెస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సిబ్బంది ఆరోగ్య మేరీ జలీల్ అహ్మద్ ఎంఎల్‌హెచ్‌పీలు హెల్త్ అసిస్టెంట్లు ల్యాబ్ టెక్నీషియన్‌లు ఏఎన్‌ఎమ్‌లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ సోమ్లానాయక్ దంపతులకు ఘన సన్మానం



**సంగం ఏప్రిల్ 24(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ డిప్యూటి కలెక్టర్ గా పదోన్నతి పొందిన బి సోమ్లానాయక్ స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఆయన నిబద్ధతను ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.అనంతరం డిప్యూటీ కలెక్టర్ సోమ్లా నాయక్ దంపతులకు ఘనంగా సన్మానం చేశారు.తన పదవీ కాలంలో అందరి సహకారంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని సోమ్లానాయక్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు మర్రిపాడు తహసీల్దార్ అనీల్ ఆత్మకూరు తహసీల్దార్ పద్మావతి ఎస్సై రాజేష్ డిప్యూటీ డీఈఓ జానకీ రామ్ టీడీపీ వైసీపీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం విఎంసి కాలనీ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్ధాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు.ప్రతి శుక్రవారం తమ ఇంట్లో మరియు ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా



వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ బందరు నిర్మిద్దాం ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేద్దాం

**- మున్సిపల్ కమిషనర్ బాపిరాజు.**


**మచిలీపట్నం ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించేందుకు నగర ప్రజలు ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు పిలుపునిచ్చారు .శుక్రవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 40 మంది స్వచ్ఛ సైనికులు పదవ డివిజన్లో స్వచ్ఛాయుధాలు, చీపుళ్ళు పట్టుకుని వీధులు శుభ్రం చేశారు .నాయర్ బడ్డి సెంటర్లో జిల్లా రెవెన్యూ అధికారి బంగ్లాకు దగ్గరలో ఒక బ్లాక్ స్పాటును గుర్తించారు ఆ బ్లాక్ స్పాట్ లోని ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు .అక్కడ ఒక మొక్క నాటేందుకు నిర్ణయం తీసుకున్నారు .మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కార్యదర్శి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీం బాగ్ , మానవతా సంస్థ ఉపాధ్యక్షుడు సన్ స్టార్ స్కూల్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి స్వామి ,సన్ స్టార్ కళాశాల ప్రిన్సిపాల్ ఆదిత్య , మానవతా సంస్థ జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి , మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యుడు వి సుందరరాం, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏవి గోపాలరావు ,కోస్తా మురళీకృష్ణ, బొమ్మిడి శ్రీరాముల లతో పాటు సన్ స్టార్ స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.కలెక్టర్ బాలాజీ పిలుపు మేరకు మచిలీపట్నాన్ని సుందర మచిలీపట్నం గా తీర్చిదిద్దుతున్నామన్నారు ఇందుకు నగర ప్రజలు సహకరించాలన్నారు .ప్లాస్టిక్ వ్యర్థాలు , చెత్త రోడ్డు మీద వేయకుండా పారిశుధ్య కార్మికులు ఇంటికి వచ్చినప్పుడు అందించాలన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ,ఇందుకు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛత




కార్యక్రమాలు చేపట్టామ మన్నారు. ఇందుకు స్వచ్ఛ సైనికులు ముందుకు రావాలన్నారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు వివిధ వార్డుల్లో పర్యటిస్తున్నామన్నారు కార్యదర్శి డా హసీంపేట్ మాట్లాడుతూ కాలవల్లో చెత్త వేయకుండా ఉంటే కాలవలు లోని మురుగునీరు సక్రమంగా పారుతుందన్నారు ఉపాధ్యక్షుడు సన్ స్టార్ స్కూల్ విద్యార్థులు తమ ఇళ్ల వద్ద ఉండే ప్రజలను పారిశుద్ధ్య కార్మికుల వచ్చినప్పుడు వారికి చెత్త అందించేందుకు అందించాలని చెబుతున్నా లన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ తో పాటు సన్ స్టార్ స్కూల్ అధ్యాపకులు పాల్గొన్నారు వైట్ బాక్స్ లో మొక్కలు పెంచే కార్యక్రమం చేపడతామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎంపీ చిన్ని లక్ష్యం:నాగుల్ మీరా

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్‌లో బడుగు వెంకన్న అద్వర్యంలో 19వ ప్రజాదర్బార్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కె. నాగుల్ మీరా ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ ప్రజాదర్బార్‌లో ప్రధానంగా వృద్ధాప్య మరియు వితంతు పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మరియు ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలు సమర్పించారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ల సమస్యలను, అర్హత ఉన్నా కార్డులు రాని విషయాన్ని బాధితులు నాగుల్ మీరా దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల కష్టాలను ఆలకించిన నాగుల్ మీరా.. పింఛన్లు, రేషన్ కార్డులు మరియు గృహ నిర్మాణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అక్కడికక్కడే సచివాలయ సిబ్బందికి మరియు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని, ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంపీ కేశినేని చిన్ని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఇటువంటి ప్రజాదర్బార్ల ద్వారా క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రభు దాస్ 49వ డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి దీపాంగి మధు, ఎస్ సీ సెల్ సీనియర్ నాయకులు కామ దేవరాజ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాసి కిరణ్,ఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పాల మాధవ్,ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణ్ రావు, ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పేరాబత్తుల రమణ,ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పిళ్ళా శ్రీను,సెల్ అధ్యక్షులు పైడమాల సుభాషిణి,తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పితాని పద్మ,తెలుగు యువత ప్రెసిడెంట్



మాధవ్,మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఎండీ అన్సర్, టి ఎన్ టి యు సి ప్రెసిడెంట్ మక్కెన భాస్కర్,ఐటీడీపీ ప్రెసిడెంట్ చైతన్య,ప్రధాన కార్యదర్శి భోగవల్లి రమేష్, డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గరావు,షేక్ నందకుమారి, విజయలక్ష్మి,ఐటీడీపీ స్రవంతి పట్నాల హరి బాబు ఫక్రుద్దీన్ దుర్గ భార్గవి మల్లేశ్వరి లంకా బుజ్జి అపర్ణ ప్రియా మట్టి లక్ష్మి 49వ డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి దీపాంగి మధు, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బుల్లా విజయకుమార్ డివిజన్ నాయకులు లంక శీను, నాగమోహన్, విక్టోరియా, బడుగు రమణ, చిట్లా నాగబాబు,మోబిన్, ఎస్ హరిబాబు, కే హరిబాబు, పచ్చబొల్ల సాంబశివరావు, ముళ్ళపూడి ప్రకాష్, ముత్యాలరావు, పల్లె పోగు ప్రసాద్, కుంచం శ్రీనివాస్, పార్వతీ, 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ ఆవరణలో ఎండు గడ్డిని వెంటనే తొలగించాలి





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎగ్జిబిషన్ ఆవరణలో ఎండు గడ్డిని వెంటనే తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ రీజినల్ ఫైర్ ఆఫీసర్ డి. మాల్యాద్రి అన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రత, ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఫైర్ ప్రివెన్షన్ టీమ్ శుక్రవారం ఉదయం బాబూరి గ్రౌండ్స్, భవానిపురం లో జరుగుతున్న ఎగ్జిబిషన్ ప్రాంగణాన్ని సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బబ్బురి గ్రౌండ్స్ చుట్టుపక్కల 6 మీటర్ల వరకున్న ఎండు గడ్డను వెంటనే తొలగించాలని, స్టాళ్లలో ఎవ్వరూ లోపల వంట చేయకూడదని, ఎగ్జిబిషన్ ప్రాంగణం నాలుగు వైపులా ఎమర్జెన్సీ గేట్లు పెట్టాలని, అంబులెన్స్, ఫైర్ వాహనాలు సులభంగా రావడానికి. ప్రతి 10 స్టాళ్లకు ఒక గ్యాప్ ఉంచాలని, రద్దీ తగ్గి ఎమర్జెన్సీలో సులభంగా వెళ్లడానికి, ఎమర్జెన్సీ ఎగ్జిట్ దారులు చూపించే బోర్డులు, మ్యాప్స్ స్పష్టంగా పెట్టాలని, ప్రతి స్టాల్ దగ్గర ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, 200 లీటర్ల నీటి డ్రమ్ తప్పనిసరిగా ఉండాలని, ఎగ్జిబిషన్ ప్రారంభానికి ముందు ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ చేయాలని, స్టాళ్లకు కప్పే డెకరేషన్ గుడ్డలు వాడకూడదని, అవి ప్రమాదకరం అని తెలిపారు. ఎగ్జిబిషన్లో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి, వేసవికాలం నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అగ్ని ప్రమాదం జరగకుండా ఖచ్చితమైన నివారణ చర్యలు తీసుకోవాలని ఎగ్జిబిషన్ నిర్వాహకులకు తెలిపారు. విస్తీనానికి తగ్గట్టుగా, అందులో ఉన్న షాపులకి తగ్గట్టుగా అగ్ని ప్రమాద నివారణ చర్యలు ఉండాలని, ఉండాల్సిన వాటిలో ఏది లేకపోయినా వారికి అనుమతి లభించదని, అనుమతి పొందిన తర్వాత కూడా వాటిని వారు సక్రమంగా నిర్వహించాలని, ఆకస్మిక తనఖీలో వారు ఏమైనా లోపం పరిశీలిస్తే వెంటనే వారి అనుమతి రద్దు చేస్తారని తెలిపారు. ఈ పర్యటనలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పనులు పరిశీలించిన మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ డిప్యూటీ సెక్రటరీ గ్రేస్ లాల్రిండికి పచువా



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోగల అమృత్ 2.0 పనుల పురోగతిని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ డిప్యూటీ సెక్రటరీ గ్రేస్ లాల్రిండికి పచువా ఐఏఎస్ శుక్రవారం ఉదయం శ్రీ కనకదుర్గ నగర్ లో అమృత్ 2.0 పథకం కింద నిర్మాణం అవుతున్న ఈ ఎస్ ఎల్ ఆర్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా రాయపూడి లో ఉన్న ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్సు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయం లో అమృత్ 2.0 పథకం కింద జరుగుతున్న పనులను విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఇంఛార్జ్ పి. సత్యకుమారి మరియు ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్షించారు.తదుపరి శ్రీ కనకదుర్గ కాలనీలో నిర్మాణం దశలో ఉన్న ఈఎస్‌ఎల్ ఆర్ పరిశీలించారు. అమృత 2.0 పథకం కింద చేస్తున్న పనులను పూర్తిచేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించి జరిగిన పనులకు తన సంతృప్తి వ్యక్తపరిచారు.ఈ పర్యటనలో ఏపీ యు ఎఫ్ ఐ డి సి యస్ ఈ ఎన్ వి. రావు, పి డి ఎమ్ సీ టీం లీడర్ టి ఆంజనేయులు, విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి. సత్యకుమారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## వరకట్న నిషేధ చట్టం-1961 అమలుపై అవగాహన, సమన్వయం పెంచాలి.

**నూజివీడు, జంగారెడ్డిగూడెం డివిజన్ లలో ఫ్యామిలీ కౌన్సిలింగు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి.**
**మండల స్థాయిలో అడ్వైజరీ బోర్డు కమిటీలు ఏర్పాటు చెయ్యాలి. - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



**ఏలూరు, ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరం శుక్రవారం వరకట్న నిషేధ చట్టం--1961 అమలు కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వరకట్న నిషేధ చట్టం--1961ను సమర్ధ వంతంగా అమలు చేయడం, మహిళలుపై వరకట్న వేధింపులను నివారించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా జిల్లా అడ్వైజరీ బోర్డు కమిటీ పనిచేయ్యాలన్నారు. ఈ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చట్టం ఉద్దేశ్యం, శిక్షలు, బాధితులకు లభించే రక్షణ, సహాయక వ్యవస్థలుపై గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వరకట్న వేధింపులకు గురైన మహిళలు లేదా వారి కుటుంబ సభ్యులు వెంటనే 'ఉమెన్ హెల్ప్‌లైన్ -- 181'కు సమాచారం అందించ వచ్చునని, అదేవిధంగా మహిళలు శారీరక, మానసిక, సామాజిక వేధింపులకు గురైన సందర్భాల్లో 'సఖి వన్ స్టాప్ సెంటర్' ద్వారా ఉచితంగా అందించే న్యాయ, వైద్య, కౌన్సెలింగు, పోలీసు సహాయ సేవలను వినియోగించు కోవచ్చునన్నారు. గృహ హింస చట్టం క్రింద ఈ ఏడాది ఇప్పటి వరకు 98 కేసులు నమోదు కాగా 46 కేసులకు రాజీ చేయడం జరిగింది. మరో 10 కేసులు కౌన్సిలింగు దశలో వున్నాయని పిడి స్త్రీసంక్షేమ అధికారి జిల్లా కలెక్టరుకు వివరించారు. ఏలూరులో వున్న 2 ఫ్యామిలీ కౌన్సిలింగు కేంద్రాలతో పాటు జంగారెడ్డిగూడెం, నూజివీడు డివిజన్లో కూడా ఫ్యామిలీ కౌన్సిలింగు కేంద్రాలను ఏర్పాటు చేయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు.

# మచిలీపట్నంలో లైంగిక వేధింపుల ఆరోపణలు..

**మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ విచారణ.**



**మచిలీపట్నం ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అకౌంటెంట్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ శుక్రవారం స్వయంగా రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ట్రెజరీ కార్యాలయానికి విచ్చేసిన ఆమె, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసును సమగ్రంగా పరిశీలించారు. జూనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న మహిళను గత సంవత్సరం నుంచి సీనియర్ అకౌంటెంట్ లోకేశ్వరరావు వేధిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఐసిడిఎస్, హ్యూమన్ రైట్స్ విభాగాల ప్రతినిధులు, మహిళా ఉన్నతాధికారుల సమక్షంలో విచారణ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కేసును పూర్తిస్థాయిలో విచారించేందుకు లోకల్ కమిషన్‌ను ఆదేశించినట్లు, వారి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని రాయపాటి శైలజ వెల్లడించారు. ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, కార్యాలయం వెలుపల గత సంవత్సర కాలం నుండి తనపై లైంగిక వేధింపులు జరుగుతున్నట్లు ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకుండా ఉన్నతాధికారులు, కేసును లోకల్ స్థాయి మహిళా కమిషన్ కు బదిలీ చేశారు. లోకల్ మహిళ కమిషన్ విచారణను నీరుగార్చే ప్రయత్నాలు జరగటంతో న్యాయం కోసం రాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపింది.ఇదిలా ఉండగా, ఈ కేసులో కొందరు ఉన్నతాధికారుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లా రెవిన్యూ అధికారుల అండదండలతో కేసును పక్కదారి పట్టించారని, భారీ మొత్తంలో లావాదేవీలు జరిగాయని ఆరోపణలు కలెక్టర్ కార్యాలయం వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిణామాలతో మచిలీపట్నం జిల్లా ట్రెజరీ కార్యాలయం ఘటన రాష్ట్రవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది. విచారణ ఫలితాలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మున్నూరు కాపులపై రాజకీయ కుట్ర జరుగుతుంది

**రాష్ట్ర ప్రభుత్వ సర్వే తప్పులతడక...రీ సర్వే చేయండి.**

**మున్నూరు కాపు సంఘ నాయకుల ఆగ్రహం**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ):**మున్నూరు కాపుల జనాభా సంఖ్య తగ్గింపుపై రాజకీయ కుట్ర జరుగుతోందని మున్నూరు కాపు రాష్ట్ర సంఘం ఆరోపించింది.ప్రభుత్వం ప్రకటించిన లెక్కలను సరిచేసి,రీ సర్వే చేపట్టాలని డిమాండ్ చేసింది.చందానగర్‌లోని సుప్రజా హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు అధ్యక్షతన 33 జిల్లాల అధ్యక్షులు,ఇన్‌చార్జిల శిక్షణా శిబిరం జరిగింది.ఈ సందర్భంగా మున్నూరు కాపుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.కోకాపేటలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో ఆత్మగౌరవ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని,గ్రామస్థాయి నుంచి సమీకరణ చేపట్టాలని తీర్మానించారు.జిల్లా సదస్సులు నిర్వహించి జనాభా లెక్కలను స్వయంగా సేకరించి ప్రభుత్వానికి నివేదికగా సమర్పించాలని నిర్ణయించారు.మున్నూరు కాపు పటేల్ ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించబోమని వక్తలు హెచ్చరించారు.భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి కార్యాచరణ అమలుకు జిల్లాల వారీగా ఇన్‌చార్జిల నియామకం చేపట్టారు.ఈ సమావేశంలో వి.ప్రకాశ్,రమేష్ హజారి తదితరులు మాట్లాడారు.గాలి అనిల్ కుమార్, మంగళారపు లక్ష్మణ్, తోడి ప్రవీణ్ కుమార్,పెద్ది పెంటయ్య, సత్యనారాయణతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు,జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# డాక్టర్ యుగంధర్‌కు గ్రామీణ వైద్యుల ఆహ్వానం....



**గుడ్లవల్లేరు: ఏప్రిల్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి కృష్ణాజిల్లా రూరల్ వైద్య సంక్షేమ సంఘ ఆత్మీయ సమ్మేళనాన్ని గుడివాడ రాజేంద్రనగర్‌లోని టీడీడీ కల్యాణ మండపంలో శనివారం ఆ సంఘం వారు నిర్వహించనున్నారు. తమ ఆత్మీయ సమావేశానికి విచ్చేయాలని కోరుతూ ఆ గ్రామీణ వైద్యుల సంఘీయులు శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.యుగంధర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించారని ఆ సంఘ గుడివాడ డివిజన్ కార్యదర్శి డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ తెలిపారు.

# రాష్ట్రంలో బలవన్మరణాలు సిగ్గుచేటు

**● ఆర్టీసీ డ్రైవర్ మృతి పై భారత కార్మికసంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టియు.) జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు షేక్ షావలి, కె.కిషన్ పత్రిక ప్రకటన ● బలవన్మరణాలకు గురైన తెలంగాణ ఉద్యమ కళాకారుడు గజ్వేల్ గిరిపల్లె మల్లేషం, డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్.**





**జవహర్ నగర్, ఏప్రిల్ 24:(వార్తా ప్రభ)**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి, 13 సంవత్సరాలు కావస్తున్న నేటికీ తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ సమూహాలు బలవన్మరణాలకు పాల్పడడం అధికార, ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలకు పరాకాష్ట అని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి, రాష్ట్ర అధ్యక్షులు కె.కిషన్ శుక్రవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. 2026, ఏప్రిల్-23, గురువారం రోజు వరంగల్, నర్సంపేట ఆర్టీసీ డిపోకి చెందిన సీనియర్ డ్రైవర్ శంకర్ గౌడ్ వంటిపై పెట్రోల్ పోసుకొని, నిప్పంటించుకొని చనిపోయిన ఘటన తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ఇది ముమ్మాటికీ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మరియు గత బీఆర్ఎస్ పాలకులు అనుసరించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల్లో బాగంగా జరుగిన హత్య అని స్పష్టం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండవరోజు ఆర్టీసీ సమ్మెలో చోటుకున్న డ్రైవర్ మరణంపై అందరికీ అందరూ మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటయిన విషయమని మండిపడ్డారు. తమ స్వార్థ రాజకీయ స్వలాభం కసం ప్రభుత్వ ఆస్తులను, సంస్థలను నిర్వీరం చేయడాన్ని తప్పుపట్టారు. దేశాన్ని, రాష్ట్రాన్ని బడా కార్పొరేట్, ప్రవేట్ వ్యక్తుల ప్రయోజనాలకు తాకట్టు పెట్టే కుట్రలో బాగమే జరిగిన శంకర్ గౌడ్ ఆత్మహత్య అని అన్నారు. దేశంలో రాష్ట్రంలో వివిధ సెక్షన్ల ప్రజానీకం తమ మనుగడలో బాగంగా జీవించే హక్కు కొరకు పోరాడుతున్న వారిపట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని, మొండివైఖరిని పాలకులు అనుసరించడం వలనే రోజురోజుకు బలవంతపు మరణాలు పెరగడానికి కారకులు అయ్యారని మండిపడ్డారు. తమ ఓటు బాంకు రాజకీయ చదరంగంలో ఎంతోమందిని పొట్టన పెట్టుకుంటున్న దళారీ, దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా న్యాయమైన, ప్రజాస్వామికమైన సమస్యల పరిష్కారం కోరకు పోరాడుతున్న శక్తులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వీరోచితమైన సమరశీల పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరాన్ని ఆర్టీసీ డ్రైవర్ మరణం పోరాడే శక్తుల కర్తవ్యాన్ని సూచిస్తున్నదని అన్నారు. బలవన్మరణాలు సమస్యలను పరిష్కరించలేవనే విషయాన్ని పోరాడే ప్రజలు, ఉద్యమకారులు, కవులు, కళాకారులు, కార్మికులు, రైతులు, విద్యార్థి, విద్యార్థినీలు, మహిళలు గ్రహించాలని కోరారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కార్మికవర్గ ఐక్యతను చాటుతూ ఉద్యమించడం ద్వారానే సాధ్యం అని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కవిగా, కళాకారుడిగా తన ఆట, మాట, పాటలతో ముందుండి ఉద్యమించిన గజ్వేల్ ప్రాంతానికి చెందిన గిరిపల్లి మల్లేషం, తన కుటుంబ సమస్యలతో ఒకపక్క ఇబ్బంది పడుతూనే ప్రత్యేక రాష్ట్రంలో కూడ గత ప్రభుత్వ, ప్రస్తుత ప్రభుత్వ ద్వంద విధానాలకు వ్యతిరేకంగా పోరాడారని, ఎంతోమంది ఆత్మబలిదానాలు చేసుకుంటే తప్ప, తెలంగాణ రాష్ట్రం సిద్ధించలేదనే విషయాన్ని గ్రహించి, తీవ్ర మనోవేదనకు గురైయ్యాడని అన్నారు. కానీ చివరికి తన ఆత్మబలిదానంతోనైన పాలకులు ఉద్యమకారుల కవులు, కళాకారుల సమస్యలను పరిష్కరిస్తారని బావించి, బలవన్మరణానికి పాల్పడ్డాడని గుర్తుచేశారు. అటు గిరిపల్లి మల్లేషం, డ్రైవర్ శంకర్ గౌడ్ లాంటివాళ్ళు ఇంకెంత మంది ఆత్మబలిదానాలు చేసుకోవాలని ప్రశ్నించారు. తెలంగాణ అమరుల త్యాగాల ఫలితంగా అధికారాన్ని చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీనవేశాలు లెక్కిస్తూ, పోరాడే ప్రజల సహనాన్ని పరీక్షకు గురిచేయడం ఇంతకన్న దుర్మార్గం, అప్రజాస్వామికం మరొకటి ఉండదని అని ఎండగట్టారు. ఇప్పటికైన ఎన్నికల హామీలతో పాటు ఆర్టీసీ, తెలంగాణ ఉద్యమకారుల చట్టబద్ద సంక్షేమబోర్డు సమస్యలను పరిష్కరించాలని షేక్ షావలి, కె.కిషన్ డిమాండ్ చేశారు. వెంటనే డ్రైవర్ మరణానికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రెండు కోట్ల నష్టపరిహారాన్ని అందించి, అతని కుటుంబంతో పాటు గజ్వేల్ గిరిపల్లె మల్లేషం కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోని, తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించేలా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మరియు ప్రజాస్వామికవాదులు డిమాండ్ చేస్తూ ఉద్యమించాలని కోరారు.

# ఇక నుంచి హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తా

**● హోటళ్ల పరిసరాలు, వంట గది అత్యంత పరిశుభ్రంగా ఉండాలి ● మాంసాన్ని నిల్వ చేసినా, గడువు తీరిన పదార్థాలను వినియోగించినా హోటళ్ళను సీజ్ చేస్తాం ● ఒకసారి వినియోగించిన నూనెను మళ్ళీ వాడరాదు ● నిబంధనలు పాటించకుంటే హోటళ్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరిక ● నగరంలోని హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ అజితా వేజెండ్ల**








**నెల్లూరు ఏప్రిల్ 24 (వార్తాప్రభ)** "నగరంలోని హోటళ్ళను ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం అంటూ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని జిల్లా కలెక్టర్ హోటల్ నిర్వాహకులను హెచ్చరించారు.శుక్రవారం సాయంత్రం నగరంలోని పలు హోటళ్లను ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కలెక్టర్ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్ రియాజ్ బసోటో హోటళ్లను తనిఖీ చేసి ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రియాజ్ హోటల్ లో పరిసరాలు పరిశుభ్రంగా లేవని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.బిర్యానీని స్వయంగా పరిశీలించారు.కిచెన్ లో ఉన్న చికెన్ ను ప్లాస్టిక్ కవర్లలో ఉంచకూడదని పెరుగు ప్యాకెట్ ఎక్స్పైరీ డేట్ గడువు ఒక్కరోజుతో ముగుస్తుంటే ఇంకా ఎందుకు వాడకుండా ఉంచారని నిర్వాహకులను ప్రశ్నించారు. పెరుగును ఉదయాన్నే తీసుకొచ్చామని సాయంత్రం వంటకానికి వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్ళ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన తాజా ఆహార పదార్థాలను అందించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా నిల్వ ఉంచకూడదని సూచించారు.ప్రధానంగా హోటల్లో పరికరాలు వంటగది భోజన శాల అత్యంత పరిశుభ్రంగా ఉండాలని తాజా నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని ఆదేశించారు.మాంసాన్ని నిల్వ ఉంచినా వినియోగదారుల నుంచి హోటళ్ళపై ఏ ఒక్క ఫిర్యాదు అందినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హోటల్ రియాజ్ బసట హోటళ్లకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంప్రూవ్మెంట్ నోటీసులను జారీ చేశారు.రెండు వారాల్లోగా హోటల్ లను పరిశుభ్రంగా పరిసరాలను వంటగదిని అత్యంత పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్ళ నిర్వాహకులకు సూచించారు.ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ రేఖ కూటమికి శాపమా? వైసీపీకి వరప్రసాదమా?

**● లక్ష్మణ రేఖకు కూటమి నాయకులు బలైపోతుంటే అదే రేఖ వైసీపీకి వరమైందా?● కైకలూరులో అధికారంలో ఎవరు? కూటమినా... లేక వైసీపినా? కూటమిలోనే అనుమానాలు! ● వరుస దెబ్బలతో కూటమి విలవిల... వైసీపీ మాత్రం విజయోత్సాహంలో? ● కూటమి లోపల మౌన కేకలు... ఎమ్మెల్యే మద్దతు ఎవరికి అన్న దుమారం.● "మేమే అధికారంలో ఉన్నామా?" కూటమి నాయకులకే క్లారిటీ లేని పరిస్థితి! ● దెబ్బల వర్షంలో కూటమి... ఆ సంబరాల్లో వైసీపీ!**




**కైకలూరు ఏప్రిల్ 24 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు ఉద్రిక్తంగా మారుతోంది. కూటమి నాయకులు మాత్రం హద్దుల్లోనే వ్యవహరిస్తున్నప్పటికీ, తమపై జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూటమి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ "లక్ష్మణ రేఖ" దాటొద్దని సూచించిన నేపథ్యంలో, కూటమి వర్గాలు తాము ఆ హద్దులను గౌరవిస్తున్నారు. అయితే వైసీపీ నాయకులు మాత్రం అధికారంలో లేకపోయినా, తామే అధికారంలో ఉన్నట్టుగా వ్యవహరిస్తూ అన్ని హద్దులను దాటేస్తున్నారని కూటమి నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వైసీపీ నాయకుల విధానానికి ఎమ్మెల్యే నుంచి పూర్తి సహాయ సహకారాలు అందుతున్నాయన్న అభిప్రాయం కూటమి నాయకుల్లో బలంగా వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల వల్ల తమకు అన్యాయం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోతున్నారు."మేము లక్ష్మణ రేఖ దాటలేదు... కానీ మాపై మాత్రం అన్ని రేఖలూ దాటుతున్నారు" అంటూ కూటమి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు తగిన రక్షణ, గౌరవం కల్పించాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను వెంటనే నియంత్రించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తక్షణమే స్పందించి, కూటమి నాయకుల ఆవేదనను అర్థం చేసుకుని కూటమి నాయకులకు తామే అధికారంలో ఉన్నామని హుందాగా ఉండండి నేనున్నాను అని ధైర్యం ఎమ్మెల్యే చెప్పాలని స్థానికంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. కూటమి శ్రేణులకు న్యాయం చేస్తూ, "తామే అధికారంలో ఉన్నాం" అనే ధైర్యం, భరోసా కల్పించాలని వారు కోరుతున్నారు.ప్రస్తుత పరిణామాలు మరింత ఉద్రిక్తతలకు దారితీయకుండా, నియోజకవర్గంలో శాంతి భద్రతలు కాపాడడానికి ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నం మంచిదైనప్పటికీ, ఈమధ్య జరుగుతున్న పరిణామాలు కూటమి నాయకులను ఒక్కొక్కరిగా కైకలూరు వైసిపి అన్యాయంగా,అక్రమంగా సంబంధం లేని కేసులలో ఇరికిస్తూ తమ పంతం నెగ్గించు కుంటూ తామే ఆధిపత్యం చెలాయిస్తున్నాం అంటూ చెప్పుకుంటున్నారు.తమపై చేస్తున్న బూటకపు, అన్యాయపు, అబద్ధపు అక్రమ కేసులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే వైసీపీ నాయకులకు కూడా లక్ష్మణాల రేఖ వర్తించేటట్లు చేయాలని కైకలూరు నియోజకవర్గ కూటమి నాయకులు కోరుతున్నట్లు తెలుస్తుంది.

# కొండపల్లి గజరాజు చెరువు సుందరీకరణకు 4.20 కోట్లు మంజూరు- చైర్మన్ చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పురపాలక అభివృద్ధి లో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ నుంచి కొండపల్లి బి కాలనీ గజరాజు చెరువు సుందరీకరణకు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కృషి తో 4.20కోట్ల రూపాయలు మంజూరయ్యాయని కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ మైలవరం నియోజకవర్గం కొండపల్లి పురపాలక ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని అన్నారు.గజరాజు చెరువు ఆధునీకరణ కాంట్రాక్టు ను మెగా సంస్థ దక్కించుకుందని,త్వరలో పనులు ప్రారంభిస్తారని చైర్మన్ చిట్టిబాబు తెలిపారు.ఈ కార్యక్రమం లో కొండపల్లి మునిసిపాలిటీ కమిషనర్ బి శ్రీనివాసరావు,ఏఈ మౌస్మీ గనియా, మునిసిపల్ డీఈ,ఏపీజిబిసి ఏఈ,కొండపల్లి పురపాలక అధ్యక్షులు కరిమికొండ బాలాజీ,చెరుకమల్లి సురేష్, దామెర్ల వెంకట్రావు, మెగా కాంట్రాక్టు సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలం పరిశీలించిన చైర్మన్ చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పురపాలక ఖిల్లా రోడ్డులో 11కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని శుక్రవారం నాడు కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ కొండపల్లి పురపాలకలో విద్యుత్ అవసరాల దృష్ట్యా నూతన సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రానున్న కాలం లో విద్యుత్ వినియోగం మరింతగా పెరిగే అవసరాన్ని దృష్టి లో ఉంచుకొని ఖిల్లా అభివృద్ధిలో భాగంగా ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కొండపల్లి మునిసిపాలిటీ కమిషనర్ బి శ్రీనివాసరావు,కొండపల్లి పురపాలక సెక్రటరీ రావి మణిరాజ్,జల్లి కాంతారావు, మండల సర్వేయర్ మంగేష్కర్,ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఏఈ ,ఏడి పాల్గొన్నారు.

# విశేషంగా అలరిస్తున్న "నృత్య సమ్మేళనం 2026"కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ):**కందుల కూచిపూడి నాట్యాలయం,శిల్పారామం ఆధ్వర్యంలో "నృత్య సమ్మేళనం--2026" శుక్రవారం అంఫిథియేటర్‌లో ప్రారంభమైంది.రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవంలో భారతీయ శాస్త్రీయ నృత్యరూపాల వైభవం ప్రతిఫలిస్తోంది.మొదటి రోజు దేశం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.స్వాతి ఆత్మనాథన్ (బెంగళూరు) భరతనాట్యం, గాయత్రి భూపతి (చెన్నై) ఒడిస్సి, ప్రసాంత్ (నిజామాబాద్) పేరిణి నృత్యాలతో ఆకట్టుకున్నారు.గురు రవి శిష్యబృందం కూచిపూడి ప్రదర్శన విశేషంగా అలరించింది.ముఖ్య అతిథులుగా వేదాంతం సత్యనర్సింహ శాస్త్రి, ఉమా మహేశ్వర పాత్రులు,కాజా నీరజ, దేబశ్రీ,పేరిణి రాజ్ కుమార్ హాజరయ్యారు.యువ కళాకారులకు వేదికగా ఈ సమ్మేళనం ఉపయోగపడుతోందని నిర్వాహకులు తెలిపారు.కందుల కూచిపూడి నాట్యాలయం వ్యవస్థాపక అధ్యక్షులు గురు రవి కూచిపూడి సంతోషం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**కామారెడ్డి,ఏప్రిల్ 24. (వార్తాప్రభ):**ఆర్యవైశ్య కుల దేవత శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి( మాఘ శుద్ధ దశమి) రోజును తెలంగాణ ప్రభుత్వ అధికారిక పండుగ గుర్తించినందుకు మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి మరియు మా ఆర్యవైశ్య కులానికి కార్పొరేషన్ కేటాయించి దానికి చైర్మన్ గా శ్రీమతి కాల్వ సుజాత ని నియమించినందుకు గాను బీబీపేట ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ సభ్యులందరూ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్, అధ్యక్షుడు పబ్బ యాదగిరి, వాసవి క్లబ్ అధ్యక్షుడుకామారెడ్డి డివిజన్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బాసెట్టి నాగేశ్వర్, మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి దుద్దల విశ్వ ప్రసాద్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూమ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ప్రశాంత్ మరియు ఆర్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## తాగునీరు, మజ్జిగ వితరణ అభినందనీయం

● రామిథేని వేణుబాబుకు ప్రగతి సభ్యుల ధన్యవాదాలు..



**గుడివాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** వేసవిలో తాగునీరు, మజ్జిగ అందించడం అభినందనీయమని లైన్స్ క్లబ్ ప్రగతి గుడివాడ అధ్యక్షుడు మాదల సురేష్ అన్నారు. స్థానిక లైన్స్ క్లబ్ ప్రగతి గుడివాడ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రంలో నాల్గో రోజు శుక్రవారం రామిథేని వేణుబాబు వితరణతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదల సురేష్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఏడాది ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు సేవలందిస్తున్నామనీ తెలియజేసారు. గుడివాడ, పరిసర గ్రామాల ప్రజలు గుడివాడ పట్టణానికి ఎంతో మంది ప్రజలు వివిధ పనులపై పట్టణానికి వచ్చే ప్రజలకు ఉచిత మజ్జిగ దాహార్తిని తీర్చడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పూర్వ అధ్యక్షుడు నల్లారి శేషగిరిరావు, ఆర్ మురళీధర్ రావు, కట్టా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితల క్రైస్తవుల రాజ్యంగ హక్కులకే ఈ నెల 26 రౌండ్ టేబులు సమావేశం



**గుడివాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం ఈ నెల 26వ తేది ఆదివారం దళిత సంఘుల జెఏసి అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాల సంఘాల జెఏసీ గౌరవాధ్యక్షులు పొంగులేటి జయరాజ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఎంఆర్‌పిఎస్, మాల సంఘాల జెఏసిల అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకార్, పొంగులేటి జయరాజులు మాట్లాడుతూ ఏప్రిల్ 26 ఆదివారం మధ్యాహ్నం 2గం॥లకు స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో దళిత క్రైస్తవులకు రాజ్యంగ హక్కుల సాధన కోసం రౌడ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 1950, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రద్దు చేయాలని, దళితులకు సంపూర్ణ మత స్వేచ్ఛ కల్పించాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని తీర్మనించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానిక మాల, మాదిగ సంఘుల రాష్ట్ర నాయకులు మల్లేల వెంకట్రావ్, దండు వీరయ్య తదితర నాయకులు పాల్గొటారన్నారు. ఈ సమావేశానికి దళిత క్రైస్తవులు తప్పని సరిగా పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు పంతగాని సురేష్, కొదమల గంగాధర్, మెండు జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి



**గుడివాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** శుక్రవారం నీలామహల్ రోడ్ లోని సాయిబాబా గుడి వద్ద ఎన్టీఆర్ స్టేడియం మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి వాకర్స్ ఇంటర్నేషనల్ 204 కృష్ణా జిల్లా లోయ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. క్లబ్ జాలి వాకర్ హైమవతి, శ్రీనివాస్‌ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ అధ్యక్షురాలు జె.వి.వి. కుమారి, కార్యదర్శి ప్రసున్నాంబ, కోశాధికారి భాగ్యశ్రీ లు క్లబ్ ఏర్పాటు ప్రారంభించినప్పటి నుండి సేవా కార్యక్రమాలు గవర్నర్ సూచనలతో కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ ట్రష్టి మున్నలూరి రామకృష్ణ, జిల్లా సెక్రటరీ అర్జా ప్రసాద్, కోశాధికారి మెరుగుమాల శివరామకృష్ణ, విజయదుర్గ మహిళా వాకర్స్ సభ్యులు ప్రమీల రాణి, పద్మావతి, రూప, దేవి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన భారతి హై స్కూల్ నందు సువర్ణ ప్రాస. సంస్కార చుక్కలు కార్యక్రమం





**కిర్లంపూడి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కిర్లంపూడిలో విజ్ఞాన భారతి హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలోఇది ఆరవసారి సువర్ణ ప్రాస డ్రాప్స్ వెయ్యడం. హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సువర్ణ ప్రాస సంస్కారము యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులుఎదుగుదల పిల్లలు యొక్క తెలివి తేటలు మానసిక శారీరక దృఢత్వం జ్ఞాపక శక్తి అధికమవడం చదువు పట్ల శ్రద్ధ వహించడం ఇలాంటి అనేక తెలివితేటలతో పిల్లలు యొక్క జ్ఞాపక శక్తి పెంపొందించడానికి ఈ సువర్ణ ప్రాస సంస్కారము కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తల్లిదండ్రులు ఇది గమనించి చిన్నారుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వాళ్లకు జ్ఞాపకశక్తి అధికంగా ఉండే విధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఈ సువర్ణ ప్రాస సంస్కారాన్ని డ్రాప్స్ ని ప్రతి విద్యార్థికి వేయించి వాళ్ళ ఉజ్వల భవిష్యత్తును కాపాడాలని తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని దగ్గరుండి ఈ సువర్ణ ప్రాస సంస్కారము యొక్క డ్రాప్స్ ను వేయించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞాన భారతి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మరియు వారి సిబ్బంది ఈ సువర్ణ ప్రాస కార్యక్రమంలో పాల్గొన్నారు

## గుడివాడలో ఆక్వా ఇండస్ట్రీ అభివృద్ధి బాధ్యత నాది : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● నందివాడ మండల ఆక్వా రైతుల సమావేశం.. తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన రైతులు..



**గుడివాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో ఆక్వా ఇండస్ట్రీ అభివృద్ధి బాధ్యత నాదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల అన్నారు. నందివాడ మండల ఆక్వా రైతుల సమావేశం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని తాళ్లూరి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు. 30 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరిగే నందివాడ మండలంలో దశాబ్దం తర్వాత ఏప్రిల్ నెలలో నీళ్లు అందించినందుకు ఆక్వా రైతులందరూ ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధాలు, టారిఫ్‌ల ప్రభావంతో నష్టాల్లో ఉండి, సాగు ఆందోళనగా ఉన్న సమయంలో, నీరు అందించడమే కాకుండా అనేక సమస్యలు పరిష్కారం అయ్యేలా, ఎమ్మెల్యే రాము అందించిన సహకారం ఎనలేనిదని సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు చెప్పారు. అనంతరం ఆక్వా రైతులు విద్యుత్ సబ్సిడీ, తదితర సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. మత్స్య శాఖ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించామని, మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డీసీ చైర్మన్ యార్లగడ్డ రవి, ఫిషరీస్ శాఖ డిడి ఉషా కిరణ్, ఏడి సిహెచ్ ప్రసాద్, ఎఫ్‌డిఓ లు జుమాయమ్మ, మంజుష.. నందివాడ మండల ఆక్వా సంఘం పెద్దలు ఆరికపూడి శ్రీనివాస్, కుమార్ రాజు, సుబ్బరాజు, లింగరాజు, పిన్నమనేని గోపీనాథ్, ధోప్పలపూడి రవి, ఉమా శంకర్ రెడ్డి, ధోప్పలపూడి ప్రసాద్, బాబురావు, జి.వెంకట్రావు, శ్రీనివాస్, లింగం ప్రసాద్, మారుతీ ప్రసాద్, పాలడుగు ధర్మపాల్, పెద్ద సంఖ్యలో రైతాంగం పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటించని పక్షంలో కఠిన చర్యలు

● బాణసంచా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్





**గుడివాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ఏప్రిల్ 24, 2026 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి బాణసంచా విక్రయ కేంద్రంలో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ విక్రయదారులను హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఉదయం గుడివాడ పట్టణంలోని పలు బాణసంచా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లాయిపాలెంలో గుడివాడ-బంటుమిల్లి రహదారిలో ఉన్న వినాయక క్రాకర్స్ మార్ట్, లక్ష్మి శ్రీనివాస ఫైర్ వర్క్స్ షాపులను రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని బాణసంచా నిల్వలు, విక్రయాల సరళి, భద్రతా ఏర్పాట్లను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలపై యజమానులతో మాట్లాడి, అగ్నిమాపక భద్రతా పరికరాల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగ విధానాన్ని ప్రదర్శించాలని సూచించగా, దుకాణ యజమానులు ఆచరణాత్మకంగా చూపించారు. అదేవిధంగా ఆటోమేటిక్ వాటర్ స్ప్రింక్లర్ సిస్టమ్ పనితీరును కూడా పరిశీలించారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఎల్లప్పుడూ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెంట డిఎస్పి పాల శ్రీనివాస్, ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి డి ఏసురత్నం, తహసిల్దార్ టిఎన్ఎస్ కిరణ్ కుమార్, సీఐ సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## బాణసంచా విక్రయ కేంద్రంలో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ బాపులపాడు మండలంలోని కానుమోలు - ఆరుగోలను గ్రామాల మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన విజయ కృష్ణ బాణసంచా విక్రయ కేంద్రంలో భద్రతా ప్రమాణాలపై అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విక్రయ కేంద్రంలో అమ్మకాలు, నిల్వ ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలను ఆయన పరిశీలించారు.దుకాణ యజమానితో మాట్లాడి, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. విక్రయ కేంద్రంలో నీటి సరఫరా వ్యవస్థ,నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు,జనరేటర్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ అలారం వంటి అగ్నిమాపక భద్రతా పరికరాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. నీటి నిల్వ కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుంటను పరిశీలించిన ఆయన, దాని స్థానంలో తప్పనిసరిగా కాంక్రీట్ ట్యాంక్ నిర్మాణం తక్షణం చేపట్టాలని ఆదేశించారు. లేదంటే నీరు భూమిలోకి ఇంకిపోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. అగ్నిమాపక భద్రతా సదుపాయాలు లేని గదుల్లో టపాసులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ చేయవద్దని స్పష్టం చేసిన ఇంచార్జి కలెక్టర్, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని విక్రయదారులకు సూచించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి డి ఏసురత్నం, హనుమాన్ జంక్షన్ ఫైర్ ఆఫీసర్ వేమూరి అమరేశ్వరరావ్, హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ ,బాపులపాడు ఇంచార్జ్ తహసిల్దార్ బి మల్లిక, హనుమాన్ జంక్షన్ ఫైర్ ఆఫీస్ రైటర్ కే వి వి ప్రసాద్ ,తదితరులు ఉన్నారు.


## వేసవి క్రీడలకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ సహకారం

-విద్యార్థులకు క్రీడా సామాగ్రి, నర్సింగ్ విద్యార్థికి ఫీజు సహాయం

**కాకినాడ,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో క్రీడా ప్రోత్సాహం పెంపొందించేందుకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ మరోసారి ముందుకు వచ్చింది. వేసవి సెలవుల్లో క్రీడల శిక్షణకు అవసరమైన సామాగ్రిని అందజేసి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నర్సింగ్ విద్యార్థి హేమకు వరుసగా మూడో ఏడాది కూడా ఫీజు సహాయం చేసి సేవా భావాన్ని చాటుకుంది. కాకినాడలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో సామర్లకోట మండలం మాధవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేసవి క్రీడలకు అవసరమైన క్రీడా సామాగ్రిని ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ అందజేశారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గోవింద్ ప్రజాదర్బార్‌లో చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన కార్యాలయం ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి వెంటనే స్పందించి, ఫౌండేషన్ ద్వారా సామాగ్రిని సమకూర్చారు.ఇదే సందర్భంగా నర్సింగ్ చదువుతున్న హేమ అనే విద్యార్థి అత్యవసరంగా కళాశాల ఫీజు సహాయం కోరగా, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ చెక్కు అందజేసి ఆదుకున్నారు.ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు గోవింద్ మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా తమ పాఠశాలకు ఫౌండేషన్ క్రీడా సామాగ్రి అందించిందని, ఆ సహకారంతో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చాటారని తెలిపారు. ఈసారి కూడా సహాయం అందించినందుకు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యాలయం ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా విద్య, క్రీడలు, ఆరోగ్యం వంటి రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించడం ఫౌండేషన్ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అరిగెల శ్రీనివాసరావు బున్నీ, సిరియాల కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణ తొలగించాలని నోటీసు జారి



**తిరువూరు టౌన్,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర నుండి పశువుల సంత వరకు చీఎ-30 పై ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగించడానికి సర్వే చెయ్యాలి అని ఇటీవల నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) వారి ఆర్ఓసి నెం:04/2025/+1 జీవో ద్వారా వారికి తెలియజేసిన మున్సిపల్ కమిషనర్ కె మనోజ.. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఈరోజు కొలతలు వేసి యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నారు..నాలుగు రోజుల్లో హైవే వారు సూచించిన వరకు ఖాళీ చేసి అప్పగించాలని పేర్కొన్నారు..నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వెంట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు వారి సిబ్బంది ఉన్నారు..

## 14 ఏళ్ల అంపాపురం గ్రామ వాసుల కలను సహకారం చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు


● ప్రజాదర్బార్‌లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే
● ఏలూరు కాలువ ద్వారా కోడు కాలువను బాగు చేయించి చెరువులకు నీరు మళ్లింపు.
● గ్రామంలోని మూడు చెరువులు నిండటంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.
● ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పనితీరును అభినందించిన మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు.





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో గత 14 ఏళ్లుగా చుక్క నీరు లేక వెలవెలబోతున్న మూడు చెరువులకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పూర్వ వైభవం తీసుకొచ్చారు. గ్రామంలోని మూడు చెరువులు ఎండిపోవడంతో ప్రజలు, పశువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన ఆయన, ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో గ్రామస్తులు సమస్యను తెలియజేయగానే తక్షణమే స్పందించి ఏలూరు కాలువ నుంచి వచ్చే కోడు కాలువను యుద్ధ ప్రాతిపదికన సరిచేసి మూడు చెరువుల్లోకి నీటిని విడుదల చేయించారు. పోలవరం కాలువ సమీపంలో ఉన్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల ఇన్నేళ్లుగా చెరువులకు నీరు రాక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వేసవికాలంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే సమయంలో తీసుకున్న ఈ చర్యతో గ్రామంలోని సుమారు మూడు వేల పశువులకు, రైతులకు, ప్రజలకు ఉపశమనం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పనితీరుపై మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావుతో పాటు గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తూ, కూటమి ప్రభుత్వం సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే పర్మిట్ రద్దు చేస్తా వెహికిల్స్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**రౌతులపూడి,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలంలో కాకినాడ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్వారీ లారీలు పై తనిఖీలు నిర్వహించగా మితిమీరిన లోడుతో నల్లరాయి ఎర్రమట్టి క్వారీ లారీలు ఎటువంటి లైసెన్స్ గాని నిబంధనలు పాటించలేనటువంటి లారీలపై 20 కేసులు నమోదు చేయగా 50వేల రూపాయలు విధించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు అదేవిధంగా ఈ విధానం ఇకనుండి నిరంతరం కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ నిబంధన ఉల్లంఘిస్తే పర్మిట్ రద్దు చేసి అపరాధ రుసుముతో పాటు కేసు నమోదు చేస్తామని శ్రీనివాస్ తెలిపారు

## ఉత్తమ డిప్యూటీ ఎంపీడీఓ గా రాసంశెట్టి హేమ ప్రకాష్



**పెడన,ఏప్రిల్ 24 (వార్తాప్రభ) :** ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో గా రాసంశెట్టి ప్రకాష్ ఎంపికయ్యారు. పెడన మండలంలో నూరు శాతం పన్నులను వసూలు చేసినందుకుగాను ఆయనకు ఈ ఘనత లభించింది.పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు మంత్రి కొల్లు రవీంద్రజిల్లా కేంద్రం మచిలీపట్నం లో జరిగిన కార్యక్రమం లో ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సహకారంతోనే తాను ఈవిజయాన్ని సాధించినట్టు ప్రకాష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ మల్లవరపు నవీన్ జడ్పీ సీఈవో డాక్టర్ జె అరుణ డిపిఓ కార్యాలయ ఏవో శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

